RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 110 ISSUE NO : 110 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | ఆదివారం,అక్టోబర్,19,2025 Sunday,October,19,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## గతాన్ని మరచి మాట్లాడొద్దు

### పాక్ కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక

లక్నో, : పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితో చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది పాక్‌ని హెచ్చరించా రు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధా ని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికిఅప్పగించారు. ఈసందర్భంగాసైన్యం పరాక్ర మం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధు నాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్‌బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ. 4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ. 3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ. 5వేలకోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని వెల్లడించారు.



## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

### – అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
### – మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

న్యూఢిల్లీ, : ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని.. వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు.




## జూబ్లీహిల్స్ పోల్స్ ఆసక్తికరం

హైదరాబాద్, అక్టోబరు 18,: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం రసవత్తరంగా సాగుతుంది. ఇప్పటికే నామినేషన్లు వేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంకా మూడేళ్లు సమయం ఉండటంతో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రజల వద్దకు వెళుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు.
అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలుపు రెండు పార్టీలకు ఎక్కువ అవసరంగా కనిపిస్తుంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ లకు ఈ గెలుపు అవసరం అని మేరకు నాయకులు శక్తివంచన లేకుండా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.... బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కావడంతో ఉప ఎన్నికల్లోనూ తమ స్థానాన్ని నిలటెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తుంది. అందుకే మరణించిన మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను అభ్యర్థిగా ఎంపిక చేసింది.



## రేవంత్ సర్కార్ ను ముంచుతున్న ఇగోలు

హైదరాబాద్, తెలంగాణ దిశ : అందరూ సీనియర్ లీడర్లే. గతంలో మంత్రులుగా పని చేసిన వాళ్లు కొందరు.. కొత్తగా అమాత్య పదవిలో కొనసాగుతున్న వాళ్లు ఇంకొందరు. కానీ సీనియర్ల మధ్య ఇగో పంచాయితీ. జూనియర్లు అంటే చిన్న చూపు అన్నట్లుగా ఉందట.. తెలంగాణ క్యాబినెట్ మినిస్టర్ల లొల్లి. ఒక మంత్రి అయిపోగానే మరో మంత్రి రచ్చకెక్కి ఇష్యూ చేస్తుండటంతో..ప్రభుత్వం, పార్టీకి డ్యామేజ్ జరుగుతుందని సీఎం రేవంత్ సీరియస్ అవుతున్నారట. ఇలా అయితే కుదరదు. ఇక నుంచి యాక్షనే అంటున్నారట. మంత్రులను గాడిన పెట్టేందుకు సీఎం రేవంత్ ఏం చేయబోతున్నారు? అమాత్యులపై చర్యలు అంటే ఎలా ఉండబోతు న్నాయి? తెలంగాణలో మంత్రుల మధ్య కొట్లాటలు.. ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి పరువు సమస్యగా మారాయి. రెండేళ్లైనా నిండక ముందే..మంత్రులు గొడవలకు దిగడం.. సర్కార్ ఇమేజ్‌కు డ్యామేజ్ చేస్తుందని టాక్. అమాత్యుల గిల్లి కజ్జాలపై సీరియస్‌గా ఉన్న సీఎం రేవంత్..మంత్రులను గాడిన పెట్టడంపై దృష్టి పెట్టారట. మొన్న పొన్నం, అడ్లూరి..నిన్న కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..ఇప్పుడు వివేక్ ఎంట్రీతో..అడ్లూరితో వివాదంపై రచ్చ. ఇలా రోజుకో ఇద్దరు మంత్రుల వివాదం న్యూస్ హెడ్‌లైన్‌గా మారి ప్రభుత్వానికి హెడెక్‌గా మారిందట. పైగా డైరెక్టుగా అధిష్టానం పెద్దలకే ఒకరిపై మరొకరు కంప్లైంట్ చేసుకుంటుండటం కూడా ప్రభుత్వాన్ని బజారున పడేస్తుందన్న భావనలో ఉన్నారట సీఎం రేవంత్.

## కొండాను కాపాడిన బీసీ నినాదం



వరంగల్,అక్టోబరు 18, తెలంగాణ దిశ : తెలంగాణ దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో ఇరుక్కోవడం, తర్వాతా ఆ వివాదం సద్దుమణగడం కొంతకాలం నుంచి రివాజుగా మారింది. అయితే, మాజీ ఓఎస్టీ సుమంత్ వ్యవహారం ఆమె పదవీ గండం వరకు దారి తీసిం ది. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి వదవి నుండి సురేఖ ను తప్పించాలన్న గట్టి పట్టుదలతో ఉన్నారన్న వార్తలు వచ్చా యి. ఇదే పరిస్థితుల్లో కొండా సురేఖ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ పిలిచి మాట్లాడడం జరిగింది. మాజీ ఓఎస్డీ సుమంత్ దక్కన్ సిమెంట్ ప్రతినిధు లను గన్ పెట్టి బెదిరించారన్న ఆరోప ణలు వచ్చాయి. ఇదే క్రమంలో సుమ ంత్ ను విచారణ నిమిత్తం అదుపులో కి తీసుకునేందుకు టాస్క్ ఫోర్స్ పోలీసులు కొండా సురేఖ నివాసానికి రావడం, అక్కడ సురేఖ కుమార్తె సుష్మిత వారిని అడ్డగించడం జరిగింది.



## ప్రశాంతంగా బీసీ బంద్

### ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన
### బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
### బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
### బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు
### అంబర్‌పేటలో కిందపడ్డ హన్మంతరావు

హైదరాబాద్, తెలంగాణ దిశ : బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు.



# బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్

## - కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హనుమంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18, (తెలంగాణ దిశ)** :బీసీల పట్ల చిత్త శుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెసేనని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ చేపట్టిన బందుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో జరిగిన బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ బీసీ బిల్లును ఆమోదించాల్సిన బిజెపి ప్రభుత్వం దోబూచులాడుతుందని విమర్శించారు. ఒక వైపు తెలంగాణలో బీసీలు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయాలలో (స్థానిక సంస్థల ఎన్నికల్లో) బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీజేపీకి 8 ఎంపీలు (ఇద్దరు కేంద్ర మంత్రులతో )సహా ఉండి ఏంటి ఉపయోగం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీ బిల్లును ఆమోదింప జేసి చట్టం ద్వారా 9 వ షెడ్యూల్లో చేర్చడానికి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తే బిజెపి టిఆర్ఎస్ పార్టీలు ముఖం చాటేశాయని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్న బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు బిజెపి మద్దతు


## - బంద్ లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి





**నాగారం, అక్టోబర్ 18, (తెలంగాణ దిశ)** :బీసీ సంఘాల బంద్ పిలుపుమేరకు తెలంగాణ బంద్ కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. నాగారం మున్సిపల్ పరిధిలో బంద్ పార్టీ ఆదేశాల మేరకు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి 22 నెలలు కావస్తున్న 420 హామీలలో ఏ ఒక్కటి కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేయడం లేదని విమర్శించారు. బీసీ సంఘాలను మోసపూరితంగా మభ్యపెట్టి సాధ్యం కాదని తెలిసిన కోర్టులను ఆశ్రయించడం ఏమిటని ప్రశ్నించారు హైకోర్టుతోపాటు సుప్రీంకోర్టులో కూడా పిటీషన్ కొట్టేశారంటే బీసీ సంఘాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ బంద్ కాంగ్రెస్ పార్టీ పతనానికి నాంది పలుకుతుందని అన్నారు. బీసీ సంఘాలు హెచ్చరికలతో ఇకనైనా కాంగ్రెస్‌పార్టీ బుద్ధి తెచ్చుకోవాలని కోరారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, నక్క కిషోర్ గౌడ్, ముద్రగణం శ్రీనివాస్, సతీష్ రెడ్డి, వెంకటేశ్వరరావు, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హరి ప్రసాద్ - రుజుల నిశ్చితార్థ వేడుక









**కీసర, అక్టోబర్ 18, (తెలంగాణ దిశ)** :శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఫౌండర్, చైర్మన్ కీసర మండల మాజీ ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ కుమారుడు హరి ప్రసాద్ – రుజులతో జరిగిన నిశ్చితార్థ వేడుక శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. శంషాబాద్ లోని జెడి కన్వెన్షన్ లో జరిగిన ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ దంపతులు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఎంవీ రెడ్డి దంపతులు, మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని కోరుతూ నిరసన




**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 18, (తెలంగాణ దిశ)** :డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని కోరుతూ బీసీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాలని కోరుతూ, బీసీ జేఏసీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బంద్, బంద్ ఫర్ జస్టిస్ పిలుపుకు మద్దతు పలికిన బిజెపి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి ఊరేగింపులు తీసి బంద్ కు మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు. కాప్రా, డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ లోని వాణిజ్య సంస్థలు, బ్యాంకులు, హోటల్స్, పాఠశాలలు, కళాశాలలు ఈ సందర్భంగా స్వచ్ఛందంగా బంద్ ను పాటించారు. సైనిక్ పురిలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె. రమేష్ యాదవ్, శివకుమార్, కిషోర్ చారి, కుమారస్వామి, విద్యాసాగర్, గణేష్ ముదిరాజ్, బేతాళ బాలరాజు, టి. కృష్ణారెడ్డి, రొయ్యల చిత్తారి ముదిరాజ్, మచ్చ లక్ష్మణ్ గౌడ్, సహదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్ గా సునీత రావు



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 18, (తెలంగాణ దిశ)** :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్లను నియమించింది. ఇందులో భాగంగా శనివారం ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ 40 మంది తో కూడిన జాబితాను విడుదల చేశారు. ఇందులో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావుకు అవకాశం కల్పించారు. ఉప ఎన్నికలలో కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్ గా సునీత రావును నియమించిన పట్ల మహిళా కాంగ్రెస్ నేతలు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా సునీతా రావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నేతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రూప్-2 ఆఫీసర్ నియామక పత్రాన్ని అందుకున్న ఎంపల్లి క్రాంతి రణదేవ్





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైటెక్ సిటీ శిల్పకళా వేదికలో మేడ్చల్ జిల్లా కుషాయిగూడ చెందిన ఎంపల్లి క్రాంతి రణదేవ్ గ్రూప్ 2 ఆఫీసర్ గా ఉద్యోగ నియామక పత్రాన్ని శనివారం అందుకున్నారు. కుషాయిగూడ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎంపల్లి పద్మారెడ్డి కుమారుడు క్రాంతి రణదేవ్. 2 ఆఫీసర్ గా ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్న సందర్భంగా పలువురు రణదేవ్ ను అభినందించారు. ఈ సందర్భంగా రణదేవ్ ను స్థానిక జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎంపల్లి పద్మారెడ్డి, మెరుగు చంద్రమోహన్, బెలిదే అశోక్ గుప్తా, శనిగరం అశోక్, యావాపురం రవి, ముత్యం ముఖేష్ గౌడ్, గోవింద్ కుంట్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**(కుషాయిగూడ, తెలంగాణ దిశ)**

# బీసీ బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు





**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 18, (తెలంగాణ దిశ) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు బంద్ లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఏఎస్ రావునగర్ లోని ప్రధాన రహదారిపై తిరుగుతూ వ్యాపార, వాణిజ్య సంస్థలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్త అంజి రెడ్డి బొజ్జ రాఘవ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి, పాకాల రాజు, ముదిగొండ లింగస్వామి, స్టేట్ ఓబీసీ కన్వీనర్ మేదరి రామలింగం, అల్లూరయ్య, ఎస్. శ్రీకాంత్ రెడ్డి, తాళ్లపల్లి సందీప్ గౌడ్, బి. నరసింహ, సిహెచ్. బాల్ నరసింహ, శివ, విష్ణు, సాహెబ్, సలీం, సుభాన్, రహమతుల్లా, రావు, పిర వల్లి, పద్మ, విజయలక్ష్మి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి : సిపిఎం



ఏఎస్ రావునగర్, అక్టోబర్ 18, (తెలంగాణ దిశ) :బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ శనివారం తలపెట్టిన తెలంగాణ బంద్ కు సిపిఎం మద్దతు ప్రకటించింది. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బంద్ ను విజయవంతం చేయడం కోసం ర్యాలీ నిర్వహించారు. సిపిఎం పార్టీ కమల్ నగర్ ఆఫీస్ నుంచి వివిధ ప్రాంతాలలో ఉన్న షాపులను బంద్ చేయిస్తూ ఈసిఐఎల్ చౌరస్తాలో నిరసన తెలిపారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, జి. శ్రీనివాసులు, నాయకులు ఎం. శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ, నాయకులు ఎం. శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ, సిహెచ్. ప్రసాద్, కెవి. చారి, కురునెల్లి వెంకట్, సిహెచ్ అశోక్, సోమయ్యచారి, శశాంక్, జీవి రావు తదితరులు పాల్గొన్నారు.

# అండమాన్ లో భారీగా చమురు నిల్వలు



న్యూఢిల్లీ: భారతదేశ ఇంధన రంగానికి ఒక భారీ శుభవార్తను కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. అండమాన్ బేసిన్‌లో భారీ మొత్తంలో సహజ వాయువు నిక్షేపాలను కనుగొన్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణతో అండమాన్ సముద్రంలో శక్తి అవకాశాల మహాసముద్రం తెరుచుకుందని కేంద్రమంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా అండమాన్ సముద్రంలో ప్రాథమికంగా నిర్వహించిన పరీక్షల్లో ఈ సహజ వాయువు నిల్వలు ఉన్నట్లు తేలిందని హర్దీప్ సింగ్ పూరీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.అండమాన్ దీవుల తూర్పు తీరం నుంచి 9.20 నాటికల్ మైళ్లు, 17 కిలోమీటర్ల దూరంలో.. 295 మీటర్ల నీటి లోతులో తవ్విన శ్రీ విజయపురం 2 బావిలో ఈ సహజ వాయువు నిక్షేపాలు ఉన్నట్లు హర్దీప్ సింగ్ పూరీ తెలిపారు. ప్రాథమికంగా నిర్వహించిన పరీక్షల్లో గ్యాస్ ఉనికి బయటికి వచ్చిందని పేర్కొన్నారు. పరీక్షల్లో సేకరించిన నమూనాలను నౌక ద్వారా కాకినాడకు తీసుకువచ్చి పరీక్షించగా.. అందులో 87 శాతం మీథేన్ ఉన్నట్లు తేలిందని కేంద్రమంత్రి వివరించారు. ఈ ప్రాంతం మయన్మార్ నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్న ఇంధన సంపదకు కేంద్రంగా ఉందని తెలిపారు. ఈ ఆవిష్కరణతో అండమాన్ బేసిన్‌లో హైడ్రోకార్బన్‌లు ఉన్నాయని ఎప్పటి నుంచో మనం నమ్ముతోంది నిజమైందని హర్దీప్ సింగ్ పూరీ స్పష్టం చేశారు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. నేషనల్ డీప్‌వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ప్రకటించిన సంగతి తెలిసిందే.అయితే ఈ నేషనల్ డీప్‌వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ లక్ష్యాలను చేరుకోవడంలో తాజా ఆవిష్కరణ ఒక ప్రధాన ముందడుగుగా మారనుందని కేంద్రమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## మూసీ కష్టాలు..!

తెలంగాణ రాజధాని, విశ్వనగరం హైదరాబాద్‌లో లోపాలను మూసీ నది బయటపెట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి మొదటి నుంచీ చెబుతున్నదే జరిగింది. ఆక్రమణలు, నగరీకరణ వల్ల కలిగే సమస్యలు, ప్రభుత్వ చర్యలు ఈ సందర్భంలో చర్చనీయాంశాలుగా మారాయి. వికారాబాద్ లో భారీ వర్షం పడుతుండటంతో మూసీ, ఈసీ నదులు ఈరాత్రికి ఉప్పొంగి ప్రవహించే అవకాశముందని కూడా అధికారులు చెబుతున్నారు. నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి మూసీ నదీ పరివాహక ప్రాంతంలోని అన్ని కాలనీలు నీట మునిగాయి. దీంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నిన్న కురిసిన భారీ వర్షాలతో నగరం అతలాకుతలమైంది. మూసీ నది ఉధృతంగా ప్రవహించడంతో పలు లోతట్టు కాలనీలు మునిగిపోయాయి.. వీధులు, ప్రధాన రహదారులు నీటమునిగిపోయి రాకపోకలు దాదాపు ఆగిపోయాయి. మూసారాం బ్రిడ్జి, చాదర్ ఘాట్ వంతెన పై నుంచి ఆరడుగుల మేర నీరు ప్రవహించింది. అలాగే మహాత్మాగాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్)లోనూ నీరు చేరింది. పరిసరాలు పూర్తిగా మునిగిపోవడంతో బస్ సర్వీసులను నిలిపివేయాల్సి వచ్చింది. ప్రయాణికుల కోసం ఎక్కే ప్రదేశాలను అధికారులు మార్చారు. గతంలో ఎన్నడూ లేని పరిస్థితులు నేడు చూడాల్సి వచ్చింది. ప్రభుత్వ యంత్రాంగం, హైడ్రా బృందాలు కలసి మునిగిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాయి. సెప్టెంబర్ 27?28, 2025లో కురిసిన భారీ వర్షాలకు మూసీ నదిని పొంగింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ వంతెనలు, మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వంటి కీలక స్థలాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి, సుమారు 1,000 మంది నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టారు. రోడ్లు మూసివేశారు. ఈ వరదలు 1908లో జరిగిన భారీ ఉపద్రవాన్ని గుర్తుచేస్తున్నాయి, అప్పుడు 15 వేల మంది మరణించారు. నగరం తీవ్ర నష్టం చవిచూసింది. వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు ఇలాంటి సంఘటనలను మరింత తీవ్రతరం చేస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.మూసీతో ముప్పు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి మొదటి నుంచి చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే మూసీ నదిని పునరుజ్జీవనం చేయడానికి భారీ ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇది నగరాన్ని వరదల నుంచి రక్షించడంతోపాటు పర్యావరణ సమతుల్యతను పెంచుతుందని తెలిపారు. ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నుంచి రూ. 4,100 కోట్ల రుణం మంజూరైంది, డిసెంబర్ 9న ప్రాజెక్ట్ ప్రారంభం కానుంది. గోదావరి నుంచి 17.5 టీఎంసీల నీటిని తీసుకువచ్చి నదిని శుభ్రపరచడం, రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, చెరువులు, నాలాలను లింక్ చేయడం ఇందులో భాగం. బ్రిటిష్ కంపెనీలు, ఇతర అంతర్జాతీయ భాగస్వాములను కూడా ఆహ్వానిస్తున్నారు. దీని ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా మార్చాలని లక్ష్యం. ఈ చర్యలు భవిష్యత్ 100 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయి. భారత్ రాష్ట్ర సమితి, బీజేపీ ఈ ప్రాజెక్ట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి, ముఖ్యంగా పేదల ఇళ్లను కూల్చివేతలు భారీ ఆందోళనకు దారితీస్తాయని ఆరోపిస్తున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును రూ. 1.5 లక్షల కోట్ల దోపిడీ'గా వర్ణిస్తూ, ప్రాజెక్ట్ డీటెయిల్డ్ రిపోర్ట్ లేకుండా ముందుకు సాగడాన్ని ప్రశ్నిస్తున్నారు. పర్యావరణవాదులు, యాక్టివిస్టులు కూడా 10 వేలకు పైగా ఇళ్లు కూల్చివేతలు పర్యావరణ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తాయని, ప్రైవేటీకరణకు దారితీస్తాయని హెచ్చరిస్తున్నారు. ఈ వివాదం రాజకీయ రంగు పులుముకుంది, ప్రజల మద్దతు కీలకంగా మారింది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ఏజెన్సీ (హైడ్రా) ఆక్రమణలను తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తోంది, చెరువులు, నాలాలను పునరుద్ధరించి వరదలను నిరోధించడానికి ఉద్దేశించబడింది. ఇటీవలి కూల్చివేతలు నగరంలోని సహజ డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచాయి, కానీ పేద కుటుంబాలను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని విమర్శలు వచ్చాయి, పెద్ద బిల్డర్లను వదిలేస్తున్నారని ఆరోపణలు. ఈ చర్యలు దీర్ఘకాలంలో వరదలను తగ్గించవచ్చు, అయితే సామాజిక ప్రభావాలు మరియు డ్యూ ప్రాసెస్ లోపాలు చర్చనీయాంశాలుగా ఉన్నాయి. మూసీ పునరుద్ధరణ హైదరాబాద్‌ను మరింత సుస్థిరంగా మార్చవచ్చు, కానీ నిర్వాసితులకు సరైన పునరావాసం, పారదర్శకత, అన్ని పక్షాల సంప్రదింపులు అవసరం. వాతావరణ మార్పుల నేపథ్యంలో, స్థానిక ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారం కీలకం. ప్రజల అవగాహన పెంచడం ద్వారా ఈ ప్రాజెక్ట్ విజయవంతమవుతుంది. నగర అభివృద్ధిని సమతుల్యంగా సాధించవచ్చు. వర్షపాతం ఇంకా కొనసాగుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. అదృష్ట వశాత్తూ ప్రాణ నష్టం జరగలేదు. ఆస్తినష్టం బాగానే జరిగినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే మూసీ పునరుజ్జీవం పథకంపై మాట్లాడుతున్నారు. దీనికి అనేక రాజకీయ పార్టీలు అభ్యంతరం తెలుపుతున్నాయి. మూసీ పునరజ్జీవ ప్రాజెక్టు అవసరాన్ని నిన్నటి కురిని వర్ష బీభత్సం కళ్లకు కట్టినట్లు చూపించింది. ఇలాగే మరికొన్నేళ్లు ఉంటే నగరం ఖచ్చితంగా నీటిలో మునుగుతుందన్న ఆందోళన ప్రతి ఒక్కరిలోనూ బయలుదేరింది. నగరంలో ఎక్కడ చూసినా నీరు చేరింది. అలాగే మూసీ ఒడ్డున ఉన్న అనేక ఆక్రమణల ను తొలగించాల్సిన అవసరాన్ని ఇప్పుడు అందరూ గుర్తించాల్సి ఉంటుంది. ఎందుకంటే రానున్న కాలంలో ఉష్ణోగ్రతలు ఏ స్థాయిలో ఉంటాయో.. వర్షాలు కూడా అదే స్థాయిలో ఉంటాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఇప్పటికైనా ప్రభుత్వానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలన్న వాదనలు మొదలయ్యాయి.

# పరిశోధనా రంగానికి ప్రమాద ఘంటికలు..!



ఈ మాట నమ్మశక్యం గానిది. కారణం పరిశోధన లేని వైజ్ఞానిక పురోగతి లేదు. వైజ్ఞానిక అభివృద్ధి లేని సమాజ పురోగమనమూ లేదు. ఈ రంగంలో పోటీపడి ముందు నిలబడలేని దేశాలు ఎంత సంపద,ఎంత సంస్కృతి, ఎంత చరిత్రవున్నా ముందుకుపోలేవు. శాస్త్ర సాంకేతికాభివృద్ధి పైనే ఆధునిక ప్రపంచం నడుస్తోంది. అమెరికా ప్రపంచాధిపత్యం కూడా దీని వల్లనే సాగుతోంది. కానీ ఆశ్చర్యంగా అమెరికా తన పరిశోధనా కార్యక్రమాలకు కత్తెర వేస్తోందట. ఫెడరల్ సైంటిస్టులను ఇంటికి పంపుతున్నారట. జాతీయ ఆరోగ్య సంస్థకు (ఎన్. హెచ్. ఐ) ఏకంగా ఈ సంవత్సరం 8 బిలియన్ డాలర్లు, వచ్చే ఏడు 18 బిలియన్ డాలర్లు కోత పెడుతున్నారట. జాతీయ సైన్సు ఫెడరేషన్ బడ్జెట్లో 5బిలియన్ డాలర్లు తగ్గించేశారట. నాసాకు సైతం 25 శాతం నిధుల కోత పడిందట. ఇక విశ్వవిద్యాలయాల సంగతి సరేసరి. "మీ నిధులు మీరు సమకూర్చుకోండి. దాతల్ని వెతుక్కోండి. మీ పరిశోధనలు సాగించుకోండి" అని ఫెడరల్ ప్రభుత్వం తేల్చి చెప్పేస్తోందట. ఒక్క ఆయుధాల పరిశోధనే దీనికి మినహాయింపు! దీంతో శాస్త్రవేత్తలు అమెరికా నుంచి వలస కట్టేందుకు సిద్ధమవుతు న్నారు. 'నేచర్ కెరీర్స్' కథనం ప్రకారం ఏకంగా 32 శాతం యూరపు బాట పడతామంటున్నారు. 'నేచర్ పోల్'లో పాల్గొన్న వారిలో 72 శాతం అగ్ర రాజ్యానికి వీడ్కోలు చెప్పేందుకు సిద్ధమవుతున్నారు.

ఇక యూరపులో చూస్తే అక్కడా నిధులు లేవు. ఎప్పుడూ ఒడిదుడుకులు. జీతాలు తక్కువ. శాస్త్రవేత్తలు తమ పరిశోధనను వదిలేసుకుని ఉన్న ఫళాన ఎక్కడికో వెళ్లిపోలేరు. ఎంత చెడ్డా ఇప్పటికీ అమెరికాదే విజ్ఞానాధిపత్యం గాబట్టి సీనియర్లు అక్కడే ఎలాగో సర్దుకుపోదామనుకుంటున్నారు! ఒకప్పుడు సింగపూర్ మంచి జీతాలిచ్చి, ఉత్తమ వసతులు కల్పించి, గొప్ప దార్శనికతతో శాస్త్రవేత్తల్ని ఆకర్షించింది. అక్కడి మంచి స్కూళ్లు, ఆరోగ్య వ్యవస్థలు, భద్రత, రవాణా, స్వచ్ఛ వాతావరణం కూడా దీనికి తోడ్పడ్డాయి. జర్మనీ నుంచి 1930లలో వందలాది వైజ్ఞానికులు అమెరికా వచ్చారు. కానీ అప్పటి కారణం వేరు. అప్పుడక్కడ వారికి భద్రత లేదు. ప్రస్తుతం కృత్రిమ మేధ, బయో టెక్నాలజీ, సెమీ కండక్టర్స్, అంతరిక్షం, క్వాంటం రంగాల్లో ఎవరిది ఆధిక్యమో వారిదే ప్రపంచాధిపత్యం. దీన్ని "గ్లోబల్ టెక్ పోటీ" అంటున్నారు. ఈ పరుగులో 84.3. పాయింట్లతో అమెరికా అగ్ర భాగాన వుంది. చైనా 65.6 పాయింట్లతో దాని వెంట పరుగిడుతోంది.

యూరపు మూడో స్థానంతో సరిపెట్టుకుంది. మిగిలినవి వాటి దరిదాపుల్లో లేవు. మన దేశం 15.2 పాయింట్లతో పదో స్థానంలో వుంటే మనకన్నా రష్యా, కెనడా, ఆస్ట్రేలియా, ఇటలీ, స్పెయిన్లు వెనకబడ్డం విశేషం. "అలాంటప్పుడు అమెరికా యూరపుల నుంచి శాస్త్రవేత్తలు మన దేశానికి వలస వస్తారా" అంటే అలా ఏమీ కనపడ్డం లేదంటారు నోబెల్ అవార్డు గ్రహీత రామకృష్ణన్. కారణం అంతర్జాతీయ ప్రమాణాల పరిశోధనా సంస్థలు మనకు తక్కువ. మన ఐఐఎస్‌సి, ఎన్‌సిబిఎస్, టిఐఎఫ్ఆర్, ఐఐఎస్ఇఆర్, ఐఐటి లు లాంటివి ఒక్కొక్కటి ఒకటి రెండు రంగాల్లో అగ్ర భాగాన వుంటే వుండొచ్చు గానీ మొత్తంగా సంస్థలుగా చూస్తే వాటి నాణ్యత ప్రపంచంతో పోటీ పడగలది కాదు. దీర్ఘకాలిక బేసిక్ రీసెర్చ్‌కి అవకాశాలు వుంటేనే అమెరికా నుంచి శాస్త్రవేత్తలు తరలి వస్తారు. ఇందులో మనం అమెరికా చైనా, యూరపులతో తూగలేకున్నాం. ఇక మొదటి 100 అత్యున్నత విశ్వవిద్యాలయాల్లో మనది ఒక్కటీ లేదు.

ఇక నిధుల దగ్గరకు వస్తే పరిశోధనా రంగానికి మనం వెచ్చిస్తున్నది జిడిపి లో కేవలం 0.7 శాతం. చైనా వ్యయంతో పోలిస్తే ఇది మూడో వంతు కూడా లేదు. సివిల్ పరిశోధనల్లో ఇజ్రాయిల్ 6.30 శాతం, దక్షిణ కొరియా 4.9 శాతం, జపాన్ 3.3 శాతం, అమెరికా 3.46 శాతం తమ జిడిపి లలో ఖర్చు చేస్తుంటే మనం ఎక్కడో వుండిపొయ్యాం! రామకృష్ణన్ అంతటితో ఆగక మన దేశ పరిశోధనా రంగానికి మౌలిక సదుపాయాలు, నిధులు లేకపోవడంతో పాటు దీర్ఘకాలిక దృక్పథం కూడా లేదంటారు. "ఇచ్చే నిధులు సకాలంలో ఇవ్వరని, స్కాలర్‌షిప్ లు ఎంత కాలానికీ రావని, ఎప్పుడు ఏ విధానాలు వస్తాయో తెలియవని, ప్రోత్సాహాలు ఇచ్చే సంప్రదాయం తక్కువని, రాజకీయాలు ఎక్కువ" అని ఆయన చెప్పుకొస్తారు.

జాతీయ పరిశోధనా ఫౌండేషన్‌కు (ఎన్. ఆర్. ఎఫ్) ఆర్భాటంగా 2011లో 50 వేల కోట్లు కేటాయించి, ఐదేళ్లలో కేవలం 14 వేల కోట్లిచ్చి, మిగిలినవి దాతల నుంచి సమీకరించుకోవాలన్న చరిత్ర మనది! ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు తక్షణ లాభాలపై ఉన్న మోజు దీర్ఘకాలిక పరిశోధనా రంగంపై ఎప్పుడూ లేని దేశం మనది! అమెరికా పరిస్థితి దీనికి భిన్నం అంటారాయన. కానీ మన దేశ శాస్త్ర సాంకేతిక శాఖా మంత్రి సైన్సు పత్రాల ప్రచురణలో మనం 2029 నాటికి అమెరికాను అధిగమిస్తున్నామంటున్నారు. ఆయన లెక్క ప్రకారం ప్రస్తుతం (2024) చైనా 8,98,949, అమెరికా 4,57,335 భారత్ 2,07,390 లతో మొదటి మూడు వరుసల్లో వున్నాయి. ప్రపంచ అత్యున్నత శాస్త్రవేత్తల్లో మనవారు 5321 మంది (జపాన్ వారు 5608, జర్మనీ వారు 10,420).కానీ సమస్య ఎక్కడ వస్తోందంటే మన పత్రాలు, పి. హెచ్. డిలు నాసిరకమైనవి. హైదరాబాదులోని ఒఎమ్ఐసిఎస్ గ్రూపునకు అమెరికా నైన్త్ సర్క్యూట్ కోర్టు 50 బిలియన్ డాలర్లు అపరాధం విధించింది. కారణం ఈ గ్రూపు ఏకాఎకి 69,000 పత్రాలు ప్రచురించింది. అన్నీ బోగస్‌వి, దండగ మారినవి.

ప్రపంచంలోని ఫేక్ జర్నల్సులో 62 శాతం ఇండియాలోనే వున్నాయంటున్నారు. కనీసం 10 శాతం పి. హెచ్. డి ల సంగతీ ఇంతే! "దీర్ఘకాలిక విధానాలు లేకపోవడం, సైన్సును రాజకీయం చేయడం, అధికారుల పెత్తనం, కాలుష్యభరిత నగరాలూ ఇలా ఎన్ని లోపాలున్నా భారతీయ సైంటిస్టుల, మరీ మన యువ వైజ్ఞానికుల కృషి చాలా గొప్పది! ఉష్ణ మండల వ్యాధుల మీదా, జీవావరణం మీదా మనవాళ్ల కృషి ప్రపంచంలో ఎవ్వరికి తీసి పోదు" అంటారు రామకృష్ణన్. దీన్ని మారుతున్న కాలంలో నూ మన దేశం నిలబెట్టుకోగలదా? అగ్రరాజ్యం పరిశోధనా రంగంలో నూ ప్రపంచాన్ని అస్తవ్యస్తం చేస్తుందా? పరిశోధనలు మందగించాక ప్రపంచ గమనం ఎలా వుంటుంది? ఇవన్నీ ప్రశ్నలు.

# డోంట్ కేర్ అన్నట్టుగా రోజా వ్యవహార శైలి




**విజయవాడ, తెలంగాణ దిశ :** ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొత్త పోరాటాలకు సిద్ధం అవుతోంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్ని తప్పుప డుతూ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడానికి రెడీ అవుతోంది. ఈ విషయంలో ఇతర రాజకీయ పక్షాల సహకారం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారు. రాజకీయ పార్టీలతో పాటు ప్రజా సంఘాలు తమతో కలిసి రావాలని కోరారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు జరిగిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడే పునాదుల స్థాయిలో ఉన్న భవనాలను చూపించి.. ఇదేనా మెడికల్ కాలేజీలు అంటూ టిడిపి ప్రశ్నిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రం నేతలు పెద్దగా మాట్లాడడం లేదు. ఒకరిద్దరు త ప్పిస్తే గట్టిగా రిప్లై ఇవ్వలేకపోతున్నారు. దీనిపై విమర్శలు రావడంతో అధినేత జగన్మోహన్ రెడ్డి సీరియస్ అయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే మాజీ మంత్రి రోజా ఈ అంశంపై మాట్లాడడం విశేషం. కొద్దిరోజులుగా రోజా కనిపించడం లేదు. ఆమె అరెస్టు ఉంటుందని అంతటా ప్రచారం జరిగింది. వైసిపి హయాంలో ఆమె క్రీడల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహించారు. ఆ సమయంలో భారీ అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వ ఆరోపణ. దీనిపై విజిలెన్స్ విచారణ కూడా ప్రారంభం అయింది. పెద్ద ఎత్తున నిధులు పక్కదారి పట్టాయని విజిలెన్స్ విచారణలో తేలింది. ఈ క్రమంలో అప్పటి మంత్రిగా వ్యవహరించినరోజాతో పాటు శాప్ చైర్మన్గాఉన్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి సైతం ఈ కుంభకోణంలో హస్తం ఉందని విజిలెన్స్ విచారణలో తేలినట్లు తెలుస్తోంది. ఖచ్చితంగా మాజీ మంత్రి రోజా అరెస్టు జరుగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అప్పటినుంచి రోజా సైతం వ్యూహాత్మకంగా సైలెంట్ అయ్యారు. అయితే ఇప్పుడు మెడికల్ కాలేజీల విషయంలో ఏకంగా హోంమంత్రి వంగలపూడి అనిత పైవిరుచుకుపడ్డారు రోజా. తద్వారా తన అరెస్టు విషయంలో భయపడడం లేదని తెలుస్తోంది. తనను అరెస్టు చేస్తే సానుభూతి వర్కౌట్ అవుతుందని ఆమె భావిస్తున్నట్లు సమాచారం. అందుకే గట్టి వాయిస్ తోనే రోజా ఇప్పుడు ముందుకు వచ్చారు. జగన్మోహన్ రెడ్డిక్యాబినెట్లో మంత్రిగా వ్యవహరించారు రోజా. ఆవెక్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో 2024 డిసెంబర్లో ఆడుదాం ఆంధ్రా పేరిట క్రీడా పోటీలు నిర్వహించారు. అయితే అప్పట్లో ఆ క్రీడా పోటీలపై అనేక రకాల విమర్శలు వచ్చాయి.

వాలంటీర్లే ఎంపైర్లుగా మారగా.. వైసీపీ సానుభూతిపరులతో క్రీడా పోటీలు నిర్వహించి పెద్ద ఎత్తున నిధులను పక్కదారి పట్టించారన్న విమర్శ ఉంది. నాసిరకం క్రీడా పరికరాలను అందించి భారీగా నిధులు గోల్మాల్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. అయితే దీనిపై అన్ని జిల్లాల నుంచి విజిలెన్స్ విచారణ జరిగింది. మాజీ మంత్రి రోజాతో పాటు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డినిఅరెస్టు చేస్తారని టాక్ నడిచింది. అయితే కొన్ని రోజుల పాటు రోజా సైలెంట్‌గా ఉన్నారు. అయితే ఇప్పుడు ఉన్నఫలంగా మీడియా ముందుకు వచ్చి ఏకంగా వంగలపూడి అనితకు సవాల్ చేశారు. మెడికల్ కాలేజీలపై అనిత తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. తనతో వస్తే పాడేరు మెడికల్ కాలేజీని చూపిస్తానంటూ సవాల్ చేశారు.

# నిరీక్షణ నిజమైన వేళ..

సమాజంలో గౌరవం..బాధ్యతాయుతమైన వృత్తి.. ఎందరో పిల్లలను ఉత్తములుగా తీర్చేదిద్దే అవకాశం ఉన్నది ఉపాధ్యాయ వృత్తిలోనే. అలాంటి ఉపాధ్యాయవృత్తిలో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఎ),సెకండ్ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి), ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టిజిటి), పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ (పిజిటి)లతోపాటు వ్యాయామామోపాధ్యాయ పోస్టుల్లోకి త్వరలో కొత్త అభ్యర్థులు రాబోతున్నారు. ఈనెల 19న నియామక ఆర్డర్లు అందుకోబోతున్న వీరంతా దసరా సెలవుల తర్వాత అక్టోబర్‌లో విధుల్లో కూడా చేరబోతున్నారు. ఈ నేపథ్యంలో వారిలో కొందరి మనోగతాన్ని తెలుసుకుందాం.

రాష్ట్రప్రభుత్వం ద్వారా పాఠశాల విద్యాశాఖ మెగా డీఎస్సీ-2025 అభ్యర్థుల తుది ఎంపిక జాబితాను విడుదల చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల పరిధిలోని ఉపాధ్యాయ ఖాళీలతో పాటు గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ, మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, మోడల్, రెసిడెన్షియల్, విభిన్నప్రతిభావంతులు, జువెనైల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలతో కలిపి మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయటానికి నోటిఫికేషన్ విడుదల చేయగా మొత్తం 3,36,300 మంది అభ్యర్థుల నుండి 5,77,675 దరఖాస్తులు వచ్చాయి. కంప్యూటర్ బేస్ట్ టెస్ట్ (సిబిటి) విధానంలో పరీక్షలు నిర్వహించగా జులై 5న ప్రాథమిక కీ విడుదల చేశారు. ఆ తర్వాత 12 వరకూ అభ్యర్థుల నుండి అభ్యంతరాలను స్వీకరించారు. నార్మలైజేషన్ విధానంలో అభ్యర్థుల టెట్ (20), డిఎస్సీ స్కోరు (80శాతం) లకు వెయిటేజీ ఇచ్చి,అన్ని మేనేజ్మెంట్లు, అన్ని కేటగిరీ పోస్టుల మెరిట్ జాబితాలు రూపొందించారు. ఏడు దశల్లో అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన జరిగింది.



బ్లైండ్, హియరింగ్ ఇంపైర్డ్, ఆర్థో, ఎంఆర్ విభాగాలకు సంబంధించిన ధ్రువపత్రాల పరిశీలనలో వైద్యశాఖ అధికారుల సహకారం తీసుకున్నారు. తుది ఎంపిక జాబితాలను పాఠశాల విద్యాశాఖ ద్వారా విడుదల చేశారు. డిఎస్సీ ఎంపిక పక్రియనంతా మెగా డిఎస్సి-2025 కన్వీనర్ ఎం.వెంకట కృష్ణారెడ్డి పర్యవేక్షించారు. అన్ని జిల్లాల్లోని జిల్లా విద్యాశాఖాధికారి, కలెక్టర్ కార్యాలయాల్లో తుది జాబితాలను ఉంచారు. 16,347 ఖాళీలకుగాను 15,941 పోస్టులను భర్తీచేయగా ఆయా విభాగాల్లో అభ్యర్థులు అందుబాటులో లేకపోవటంతోపాటు 406 పోస్టులు భర్తీ కాలేదు. తుది జాబితాలో ఎంపికైన వారిలో 7955 మంది మహిళలు, 7986 మంది పురుషులు ఉన్నారు. రాజధాని అమరావతిలోని వెలగపూడిలో మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభ్యర్థులకు నియామక పత్రాలను అభ్యర్థులకు అందజేయనున్నారు. మెగా డిఎస్సీలో ఎంపికైన వారికి ఈనెల 22 నుంచి 29 వరకూ కేటాయించిన జిల్లాల్లో శిక్షణ ఇస్తామనీ,భర్తీ కాని 406 పోస్టులను వచ్చే డిఎస్సీలో కలుపుతామని, ఇక నుంచి ఏటేటా డిఎస్సీ నిర్వహిస్తామనీ, ఈ నవంబర్‌లో టెట్ ఉంటుందని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్‌జిటిలుగా అక్కాచెల్లెల్లు: రేపల్లె మండలంలోని మోళ్లగుంట గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, కృష్ణకుమారి దంపతుల కుమార్తెలు కొక్కిలిగడ్డ సుధారాణి, పావనిలు సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి)గా ఎంపికయ్యారు. శ్రీనివాసరావు బీమా కంపెనీలో ఏజెంట్‌గా పనిచేస్తున్నారు. కృష్ణకుమారి గృహిణి. సుధారాణి 1 నుంచి 10వ తరగతి వరకు ప్రగతి విద్యాపీఠం స్కూల్‌లో చదివారు. రామాంజనేయులు మాస్టర్ మార్గదర్శకత్వంలో ప్రిపరేషన్ చేశారు. అవనిగడ్డలోని ప్రగతి ఇనిస్టిట్యూట్‌లో పూర్ణ మాస్టార్ వద్ద కోచింగ్ తీసుకున్నారు. 82.47 మార్కులు 159వ ర్యాంక్ సాధించారు. కొక్కిలిగడ్డ పావని 1నుంచి 8వ తరగతి వరకు మోళ్లగుంట ప్రగతి విద్యాపీఠం స్కూలులో చదివారు. 9,10తరగతులు కొత్తపాలెంలోని నవజీవన్ మోడల్ హైస్కూల్‌లో పూర్తిచేశారు. ప్రసాద్ మాస్టర్ మార్గదర్శకత్వం ఇచ్చారు. అవనిగడ్డలోని ప్రగతి ఇనిస్టిట్యూట్‌లో పూర్ణ మాస్టార్ వద్ద కోచింగ్ తీసుకున్నారు. 83.21 మార్కులతో 133వ ర్యాంక్ సాధించారు. చిత్తూరు జిల్లా పుంగనూరు సమీపంలోని వేపమాకులపల్లెకు చెందిన గౌరమ్మ, మునివెంకటప్ప దంపతులకు నలుగురు కుమార్తెలు.. వీణాకుమారి, వాణి, వనజాక్షి, శిరీష. తండ్రి చిన్నప్పుడే చనిపోయినా, తల్లి కష్టం వృథా కాకుండా పోటీపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు నలుగురూ. వీరిలో పెద్ద కూతురు వీణా కుమారి, మూడో కూతురు వనజాక్షి పోలీస్ కానిస్టేబుళ్లు కాగా, రెండో కూతురు వాణి, చివరి అమ్మాయి శిరీష టీచర్ (ఎస్జీటీ) ఉద్యోగాలు సంపాదించారు.



## బూడిద గుమ్మడికాయలను అంత తేలిగ్గా

# తీసిపారేయకండి..

### వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

గుమ్మడికాయల్లో మనకు రెండు రకాల కాయలు అందుబాటులో ఉంటాయన్న విషయం విదితమే. సాధారణ గుమ్మడికాయలను అందరూ తింటారు. కానీ బూడిద గుమ్మడికాయలను మాత్రం కేవలం దిష్టి తీయడానికి లేదా గుమ్మం వద్ద దిష్టి తగలకుండా కట్టేందుకు మాత్రమే ఉపయోగిస్తారు. వాస్తవానికి బూడిద గుమ్మడికాయ కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బూడిద గుమ్మడికాయతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగితే అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. అలాగే దీంతో వంటకాలను కూడా చేసి తినవచ్చు. 100 గ్రాముల బూడిద గుమ్మడికాయను తింటే అందులో 96 శాతం నీరే ఉంటుంది. 17 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. 4 గ్రాముల పిండి పదార్థాలు, 3 గ్రాముల ఫైబర్, 1 గ్రాము ప్రోటీన్లు ఉంటాయి. అలాగే వీటిలో విటమిన్లు సి, బి1, బి2, బి3, బి5, బి6లతోపాటు క్యాల్షియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, మెగ్నిషియం, జింక్, మాంగనీస్ అధికంగా ఉంటాయి.

**బరువు తగ్గేందుకు..:** బూడిద గుమ్మడికాయల్లో 96 శాతం మేర నీరే ఉంటుంది కనుక ఈ కాయలను తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా శరీరానికి చల్లదనం లభిస్తుంది. శరీరంలో ఉండే వేడి పోతుంది. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ సమస్య రాకుండా ఉంటుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంలో ఉ ంటాయి. దీంతో శరీరం యాక్టివ్‌గా, చురుగ్గా ఉంటుంది. బూడిద గుమ్మడికాయలతో మనకు చాలా తక్కువ క్యాలరీలు లభిస్తాయి. పైగా ఫైబర్ ఉంటుంది కనుక దీన్ని తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్నవారు బూడిద గుమ్మడికాయను తింటుండాలి. దీంతో బరువును తగ్గించుకోవచ్చు. బరువు నియంత్రణలో ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..:** బూడిద గుమ్మడికాయల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. ఈ కాయలను తింటే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. ఈ కాయలు సహజసిద్ధమైన ఆల్కలైన్ స్వభావాన్ని కలిగి ఉంటాయి. అందువల్ల శరీరం లేదా జీర్ణాశయంలో అధికంగా ఉండే ఆమ్లాలను బయటకు పంపుతాయి. బూడిద గుమ్మడికాయలు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఈ కాయలను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా చూస్తుంది. ఈ కాయలను తింటే అనేక రకాల బి విటమిన్లు లభిస్తాయి. ఇవి మన శరీరానికి శక్తి నిరంతరం అందేలా చూస్తాయి. దీంతో శరీరం చురుగ్గా ఉ ంటుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. యాక్టివ్‌గా ఉంటారు. తీవ్రమైన అలసట, నీరసం సైతం తగ్గిపోతాయి.

**మానసిక ఆరోగ్యానికి..:** బూడిద గుమ్మడికాయ మెదడుపై రిలాక్స్ ఫీలింగ్ ను కలగజేస్తుంది. అందువల్ల ఈ కాయలను తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఈ కాయలను తింటే శరీరంలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్, కిడ్నీలు డిటాక్స్ అవుతాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలను శరీరం సులభంగా బయటకు పంపుతుంది. దీంతో రోగాలు రాకుండా ఉంటాయి. ఇలా బూడిద గుమ్మడికాయలతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ కాయలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

## 'అయ్యో.. పాపం!'




కార్తికేయ నాలుగో తరగతి చదువు తున్నాడు. ఆదివారం కావటంతో ఆలస్యంగా నిద్ర లేచాడు. గమనించిన తల్లి పెరట్లో మొక్కలకు నీళు పట్టమని పురమాయించింది. కార్తికేయ అయిష్టంగా పెరట్లోకి వెళ్లాడు. అక్కడ నీళ్లు వృథాగా పోతున్నాయి. వెంటనే పంపుకు పైపు తగిలించి మొక్కలకు నీళ్లు పట్టసాగాడు. కార్తికేయ నీళ్లతో సరదాగా ఆడుకుంటూ మొక్కలకు నీళ్లు పెడుతున్నాడు. ఇంతలో తన దృష్టి ఒకచోట పడింది. అక్కడ ఓ బుజ్జి వానపాము భూమిలోంచి బయటకు రావటానికి ప్రయత్నిస్తున్నది. కార్తికేయ ఆసక్తిగా దాన్ని గమనించసాగాడు. చివరకు అది విజయం సాధించింది. భూమి మీదకు రాగానే దానికి అంతా కొత్తగా కనిపించింది. మెల్లగా అటూఇ టూ పాకటం ప్రారంభించింది. అలా పాకుతూ చెట్టు కిందకు చేరింది. అక్కడే వున్న చీమలు, బుజ్జి వానపామును గుర్తించాయి. ఆహారం దొరికిందని ఆనందంతో వానపాము దగ్గరకు వచ్చాయి. దానికి ఏమీ అర్థం కాలేదు. చీమలన్నీ మూకుమ్మడిగా వానపాము మీద దాడిచేశాయి. వానపాము బిత్తరపోయింది. బాధతో శరీరాన్ని కదిలి స్తూ తప్పించుకోవాలని చూసింది. కానీ దాని వల్ల కాలేదు. భూమిలోకి వెళ్లాలని చూసింది. కానీ సాధ్యం కాలేదు. చీమలు కుట్టటంతో బాధతో మెలికలు తిరగసాగింది. బుజ్జి వానపాము పరిస్థితి కార్తికేయను కదిలించింది. దానిని రక్షించాలని నిర్ణయించుకున్నాడు. ఇంతలో మెరుపులాంటి ఆలోచన వచ్చింది. తన చేతిలో వున్న నీళ్ల పైపును వానపాము వైపు మళ్లించాడు. అంతే.. నీళ్ల ధాటికి చీమలన్నీ వానపా మును వదిలి తలో దిక్కుకు పోయాయి. వానపాము బతుకు జీవుడా అనుకుంటూ భూమి లోపలికి పరుగు తీసింది. దానిని రక్షించానన్న ఆనందంతో కార్తికేయ తన పనిలో నిమగమయ్యాడు.

## పొట్టలో అసౌకర్యంగా ఉండి

# విరేచనాలు అవుతున్నాయా..?

### ఈ చిట్కాలను పాటించండి..!



సహజంగానే మనకు జీర్ణ సమస్యలు అధికంగా వస్తుం టాయి. ఇందుకు అనేకే కారణాలు ఉంటాయి. ఎక్కువగా కలుషిత ఆహారం తినడం లేదా నీళ్లను తాగడం వల్ల మనకు పొట్టలో అసౌక ర్యం ఏర్పడుతుంది. కొందరికి విరేచనాలు ఎడతెరిపి లేకుండా అవు తూనే ఉంటాయి. అయితే ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన వంట ఇంట్లో ఉండే పదార్థాలతోనే అత్యంత సహజసి ద్ధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఈ పదార్థాలను ఉపయోగిస్తే పొట్టలో ఏర్పడే అసౌకర్యం తొలగిపోవడమే కాదు విరేచనా లు కూడా ఆగిపోతాయి. అలాగే ఇతర జీర్ణ సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.

అల్లం..: అల్లంలో యాంటీఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణాశయ గోడలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి. దీంతో పొట్టలో ఏర్పడే అసౌకర్యం తగ్గిపోతుంది. అలాగే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అల్లాన్ని తీసుకుంటే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. చిన్న అల్లం ముక్కను 2కప్పుల నీటిలో వేసి ఒక కప్పు నీరు అయ్యేవరకు మరిగించాలి. అనంతరం ఆనీళ్లను వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే అందులోకాస్త తేనె కలిపి తాగేయాలి. ఇలా రోజుకు 2 సార్లు తాగితే మంచి ఫలితం ఉంటుంది. అలాగే చిన్న అల్లం ముక్కను నోట్లో వేసుకుని నేరుగా అలాగే నమిలి తినవచ్చు. భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసంసేవిస్తున్నా కూడా ఫలితం ఉంటుంది. జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం అద్భుతంగా పనిచేస్తుంది.

పుదీనా ఆకులు..: పుదీనా ఆకుల్లో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉ ంటాయి. ఇవి జీర్ణాశయ గోడలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి. దీంతో పొట్టలో ఏర్పడే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్ బయటకు వెళ్లిపోతుంది. వికారం తగ్గుతుంది. కొన్ని పుదీనా ఆకులను నోట్లో వేసుకుని నమిలి మింగవచ్చు. లేదా పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా రోజుకు 2 నుంచి 3 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది. అన్ని రకాల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అలాగే జీలకర్ర కూడా ఈ సమస్యలకు అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల జీలకర్రను తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్ తగ్గిపోతాయి. జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగుతుండాలి. లేదా ఒక గ్లాస్ మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి వేసి కలిపి తాగుతున్నా కూడా ప్రయోజనం ఉంటుంది.

బేకింగ్ సోడా, నిమ్మరసం..: బేకింగ్ సోడా సహజసిద్ధమైన అంటాసిడ్ మాదిరిగా పనిచేస్తుంది. ఇది జీర్ణాశయంలో అధికంగా ఉత్పత్తి అయ్యే యాసిడ్ల ప్రభావాన్ని తగ్గిస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, గుండెల్లో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఏర్పడే అసౌకర్యం తొలగిపోతుంది. అలాగే నిమ్మరసం యాసిడ్ స్వభావాన్ని కలిగి ఉ న్నప్పటికీ ఇది పొట్టలోకి చేరితే భిన్నంగా పనిచేస్తుంది. అందువల్ల ఈ రెండింటి మిశ్రమం పొట్టలో ఏర్పడే

అసౌకర్యాన్ని తొలగిస్తుంది. ఒక గ్లాస్ నీటిలో అర టీస్పూన్ బేకింగ్ సోడా, సగం నిమ్మ చెక్క రసాన్ని పిండి బాగా కలిపి ఈ మిశ్రమాన్ని రోజుకు ఒకసారి సేవించాలి. ఇలా చేస్తుంటే పొట్టలో ఏర్పడే అసౌకర్యం నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా అజీర్తి తగ్గిపోతుంది. దీని వల్ల విరేచనాల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఇలా పలు సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే వర్షాకాలంలో వచ్చే జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

## ఆ అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లకు నెయ్యి విషంతో సమానమట..!



భారతీయ వంటకాల్లో చాలావరకు నెయ్యితో చేసేవే ఉంటాయి. స్వీట్స్ నుంచి టిఫిన్స్ వరకు ప్రతీది నెయ్యితో తినేవాళ్లు ఎక్కువగా ఉంటారు. నెయ్యితో ఆహారానికి అదనపు రుచి వస్తుంది. పప్పు, పచ్చడి, చపాతీ ఇలాఏదైనా సరే నెయ్యిలేకుండాతినేందుకు చాలామం ది ఇష్టపడరు. వాస్తవానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. కానీ కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు మాత్రం నెయ్యిని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆ అనారోగ్య సమస్యలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.. వాస్తవానికి నెయ్యిలో ఎన్నో పోషకాలుంటాయి. నెయ్యి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు అందాన్ని కూడా పెంచుతుంది. అయితే గుండె, మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా వాడొద్దని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే నెయ్యిలో ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉ ంటాయి. ఇవి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయని అంటున్నారు. అదేవిధంగా జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా నెయ్యిని తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్యాస్, అజీర్ణం లాంటి సమస్యలతో బాధపడు తున్నవారు నెయ్యిని ఎక్కువగా తినకూడదని అంటున్నారు. జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా తింటే ఆ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయని హెచ్చరిస్తున్నారు. రక్తపోటు (బీపీ) సమస్యలు ఉన్నవాళ్లు కూడా నెయ్యిని దూరం పెట్టాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. నెయ్యిలోని కొవ్వు ఆమ్లాలు రక్తపోటును పెంచుతాయని చెబుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం లాంటి సమస్యలు ఉన్నప్పుడు నెయ్యిని తినకపోవడమే మంచిదని అంటున్నారు. ఇక అధిక బరువు ఉన్నవాళ్లు, బరువు తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉ ండాలని చెబుతున్నారు. నెయ్యి ఎక్కువగా తింటే మరింత బరువు పెరిగిపోతారని నిపుణులు అంటున్నారు.

నెయ్యిలో కాలరీలు కూడా ఎక్కువగా ఉంటాయని, అందువల్ల బరువు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మధుమేహం సమస్య ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉంటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో ఉండే కొవ్వుల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి షుగర్ పేషెంట్స్ నెయ్యికి దూరంగా ఉండాలని అంటున్నారు.

# ఐటీపీ అంటే ఏమిటి?



మా బాబుకు ఏడు సంవత్సరాలు. హుషారుగానే ఉంటాడు. కాళ్ల మీద మచ్చలు వస్తే హాస్పిటల్‌కి వెళ్లాం. మా బాబుకు 'ఇమ్యూన్ థ్రాంబోసైటోపీనిక్ పర్ప్యుర' (ఐటీపీ) ఉందని నిర్ధారించారు. తనకు జ్వరం వంటి సమస్యలేవీ లేవు. బాగానే ఆడుకుంటున్నాడు. అన్ని పనులూ చేస్తున్నాడు. ఈ మచ్చలు బ్లీడింగ్ అని డాక్టర్ చెప్పారు. అదే తగ్గిపోతుందని భరోసా ఇచ్చారు. రక్తంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య తక్కువగా ఉంటే డెంగ్యూ వంటి ఇన్‌ఫెక్షన్లు వస్తే ప్రమాదం కదా%ొ% ఏం చేయాలి? డాక్టర్‌కు చూపించారు. పరీక్షలు చేయించారు. వ్యాధి నిర్ధారించారు. మీరు చెప్పే లక్షణాల ప్రకారం.. ఆ సమస్య ఐటీపీ అవ్వడానికే ఆస్కారం ఉంది. మీరు కొన్ని వారాలుగా ఉన్న సమస్య అన్నారు. డెంగ్యూ లాంటి ఇన్‌ఫెక్షన్‌లో కూడా రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. జ్వరంతో నీరసపడతారు. క్రమంగా ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. తర్వాత క్రమంగా పెరుగుతాయి. డెంగ్యూలో వేరే రక్త కణాలు కూడా తగ్గుతాయి. అటువంటి లక్షణాలు ఏవీ ఉన్నట్టు మీరు రాయలేదు. కొన్ని వారాలు ఉంది కాబట్టి కంప్లీట్ బ్లడ్ కౌంట్ చూసి.. అందులో ప్లేట్‌లెట్స్ ఎలా ఉన్నాయి? ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్తకణాల సంఖ్య ఎలా ఉందో లెక్కిస్తారు. ఇప్పటికే డాక్టర్‌కు చూపించారు.

కాబట్టి ఆ అవసరం లేదు. దాదాపు తొంభై శాతం మంది పిల్లల్లో ఐటీపీ దానంతట అదే తగ్గిపోతుంది. ఒక పది శాతం మందిలో ఎక్కువ రోజులపాటు%ొ% అంటే దాదాపు ఆరు నెలలు దాటి ఉ ంటుంది. దీనిని 'క్రానిక్ ఐటీపీ' అంటారు. చాలామంది పిల్లలకు వైద్యం అవసరం ఉండదు. ప్లేట్‌లెట్స్ కణాలకు వ్యతిరేకంగా కొన్ని ప్రొటీన్లు మన శరీరంలో తయారవుతాయి. ఆ ప్రొటీన్లు ఏదైనా ఇన్‌ఫెక్షన్ బారినపడినప్పుడు రక్తంలోని ప్లేట్‌లెట్స్‌ని తింటాయి. ఐటీపీ బాధితుల్లో ఉన్న కొద్దిపాటి ప్లేట్‌లెట్స్ బాగానే పనిచేస్తాయి. ఈ సమస్య ఉన్నప్పుడు తక్కువ పరిమాణంలో రక్తస్రావం (పర్ప్యుర) అవుతుంది. అంతేతప్ప ఇంకేమీ కాదు.

కొన్నిసార్లు చిగుళ్ల నుంచి రక్తస్రావం కావొచ్చు. విరేచనంలో కూడా రక్తం పడొచ్చు. అరుదుగా కొందరిలో అధిక రక్తస్రావం అవుతుంది. ఇది కొంత ప్రమాదకరం. ముక్కులోంచి కూడా బ్లీడింగ్ వస్తుంది. ఇవన్నీ ఐటీపీ సమస్య హెచ్చరికలు. పిల్లలకు ఈ సమస్య ఉంటే బడిలో టీచర్లకు ముందే చెప్పాలి. అకస్మాత్తుగా రక్తస్రావం అయితే చూసుకుంటారు. నొప్పులు నివారించే మందులు వాడకూడదు. అనారోగ్య సమస్యతో డాక్టర్ దగ్గరకు పోయినప్పుడు ఐటీపీ ఉ ందని ముందుగా చెప్పాలి. ఐటీపీ సమస్య ఆరు నెలలకు పైగా ఉ ంటే ఎముక మజ్జ (బోన్ మారో) పరీక్ష చేయించాలి. డాక్టర్ చెప్పిన విధంగా చేస్తూ, వైద్యుల సూచనలు పాటిస్తూ ఉండాలి.

# వరంగల్ ఆర్టీసీలో ఏఐ అద్భుతాలు



**వరంగల్, తెలంగాణ దిశ :** ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఉంది. కేవలం ఐటీ రంగాలకే పరిమితం కాకుండా, ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాన్ని ప్రభావితం చేస్తున్న ఈ సాంకేతికతను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రెగ్యులర్ బిజినెస్‌లోకి విజయవంతంగా తీసుకువచ్చింది. కేవలం ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరచడమే కాకుండా, అంతర్గత సామర్థ్యాన్ని పెంచడం, ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవడం, ముఖ్యంగా సిబ్బంది ఆరోగ్యస్థితిని అత్యంత ఆధునిక పద్ధతిలో పర్యవేక్షించడం వంటి బహుళ ప్రయోజన లక్ష్యాలతో ఆర్టీసీ ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. టీజీఆర్టీసీ తీసుకొచ్చిన ఈ ఏఐ ప్రాజెక్ట్ ఒక సమగ్రమైన ప్రయత్నంగా కనిపిస్తోంది. సంస్థ ప్రకటన ప్రకారం, తమ ఉత్పాదకతను పెంపొందించుకోవడంతో పాటు, సిబ్బంది పనితీరును మెరుగుపరుచుకోవడం, వారి ఆరోగ్య స్థితిని పర్యవేక్షించడం దీని ముఖ్య ఉద్దేశాలుగా కనిపిస్తున్నాయి. ప్రజలకు మరింతగా సేవలను అందించేందుకు, రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేయడం కోసం ఏఐ ఉపయోగించనున్నారు. మానవ వనరుల సంక్షేమం, ఆపరేషనల్ ఎఫిషియెన్సీని ఒకే తాటిపైకి తీసుకురావడంలో టీజీఆర్టీసీ లేటెస్ట్ సాంకేతికతను వాడుకుంటోంది. ఏఐ ప్రాజెక్టుల అమలు అనేది కేవలం సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేయడంతో చేతులు దులుపుకునే ప్రక్రియ కాదు. దానికి సరైన సాంకేతిక పరిజ్ఞానం, లోతైన నైపుణ్యం, పటిష్టమైన ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహం అవసరం. ఈ కీలకమైన అంశాలలో టీజీఆర్టీసీకి హన్స ఈక్విటీ పార్టనర్స్ ఎల్ఎల్పీ అనే సంస్థ తోడ్పాటు అందిస్తోంది. ఈ కంపెనీ భాగస్వామ్యం ద్వారా, సాంకేతిక సలహాలు, నైపుణ్యం వ్యూహాలను అందించి, ఏఐ వ్యవస్థను రాష్ట్రంలోని అన్ని డిపోల్లోనూ సులభంగా అమలు జరిగేలా ఆర్టీసీ ప్లాన్ చేసింది. అంతేకాకుండా, కేవలం బయటి నిపుణులపై ఆధారపడకుండా, సంస్థాగతంగా ఏఐ వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు యాజమాన్యం ఒక ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసింది. సంస్థలో సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న అధికారులను గుర్తించి, వారికి ఈ టీమ్‌లో ప్రాధాన్యం కల్పించారు. ఈ ప్రత్యేక టీమ్ సభ్యులకు హన్స ఈక్విటీ పార్ట్ నర్స్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. ఇది, భవిష్యత్తులో ఆర్టీసీ పూర్తిగా సాంకేతికతను తమ అదుపులోకి తీసుకునేందుకు చేస్తున్న అంతర్గత పెట్టుబడిగా చూడవచ్చు.

ఏఐతో సిబ్బంది సంక్షేమం: 40 వేల మంది ఆరోగ్య పర్యవేక్షణ: సాధారణంగా ఏఐ అంటే మొదటగా ఆపరేషనల్ లేదా కస్టమర్ సేవల్లో వినియోగాన్నే ఊహించుకుంటాం. కానీ, టీజీఆర్టీసీ తీసుకున్న నిర్ణయాల్లో అత్యంత ప్రత్యేకమైన, విలువైన అంశం ఏమిటంటే తమ 40 వేల మంది సిబ్బంది ఆరోగ్య స్థితిని ఏఐ ద్వారా పర్యవేక్షించడం. 'గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్'లో భాగంగా ఉద్యోగులకు చేసిన వైద్య పరీక్షల డేటాను ఏఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో విశ్లేషిస్తున్నారు. ఈ ఆధునిక వ్యవస్థ ద్వారా సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని ముందుగానే అంచనా వేసేందుకు అవకాశం కలుగుతుంది. ఉదాహరణకు, ఒక డ్రైవర్ లేదా కండక్టర్ భవిష్యత్తులో గుండె సంబంధిత లేదా ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంటే, ఏఐ ఆ రిస్క్‌ను గుర్తించి హెచ్చరించగలదు. తద్వారా నివారణ చర్యలు తీసుకోవడానికి, సకాలంలో వైద్య సలహా అందించడానికి వీలు కలుగుతుంది. మొదటగా, ఈ ఆరోగ్య పర్యవేక్షణ ప్రాజెక్ట్‌ను ఆరు డిపోల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేశారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ నుంచి వచ్చిన ఫలితాలు అత్యంత సానుకూలంగా ఉండటంతో, ప్రస్తుతం ఈ కీలకమైన కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని డిపోల్లోనూ అమలు చేస్తున్నారు. ఇది ఉద్యోగుల భద్రతకు, పనితీరుకు ఎంతో కీలకం. ఆరోగ్యంగా ఉన్న సిబ్బంది మాత్రమే రోడ్డుపై సురక్షితమైన సేవలను అందించగలరు. ఆర్టీసీ కార్యకలాపాలలోకి విస్తృతంగా ఏఐని వినియోగించుకోవాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో అత్యంత ముఖ్యమైన మార్పు ఆటోమెటిక్ షెడ్యూలింగ్. త్వరలోనే ఏఐ ద్వారా బస్సుల షెడ్యూలింగ్‌ను పూర్తిగా ఆటోమెటిక్ చేసేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది. ప్రస్తుతం మాన్యువల్‌గా లేదా సంప్రదాయ పద్ధతుల్లో రవాణా షెడ్యూల్స్ తయారు చేయడం జరుగుతుండగా, ఏఐ ప్రవేశంతో ఇది పూర్తి డేటా ఆధారితంగా మారుతుంది. ఏఐ వ్యవస్థ.. ఆ రోజు ఏ వారం, ఏమైనా పండుగలు ఉన్నాయా అనే అంశాల ఆధారంగా ప్రయాణికుల రద్దీని అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తుంది. అంచనా వేసిన రద్దీకి అనుగుణంగా, అదనపు బస్సులను ఏ డిపో నుంచి, ఏ రూట్‌లో, ఏ సమయాల్లో ఏర్పాటు చేయాలో నిర్ణయించేలా ప్లాన్ చేస్తున్నారు. దీని వలన రెండు ప్రధాన ప్రయోజనాలు కలుగుతాయి:

1. ఖర్చుల తగ్గింపు: రద్దీ లేని సమయాల్లో అనవసరంగా బస్సులు నడపాల్సిన అవసరం ఉండదు, ఫలితంగా ఇంధనం, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి.
2. ప్రజా సంతృప్తి: రద్దీ ఎక్కువగా ఉన్న సమయాల్లో, పండుగలు లేదా ప్రత్యేక రోజుల్లో ప్రయాణికులకు సకాలంలో బస్సులు అందుబాటులో ఉంటాయి, దీంతో సేవలు మరింత ప్రజానుకూలంగా మారతాయి.

మంత్రి అభినందనలు, భవిష్యత్తు మార్గదర్శకాలు ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇటీవల సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ఏఐ ప్రాజెక్టు అమలు తీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సంస్థ పనితీరు మెరుగుపరచుకోవడానికి ఏఐని వినియోగించుకోవడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు. ఆయన ఆర్టీసీ ఉన్నతాధికారులను అభినందించారు కూడా. ఆర్టీసీ పురోగతికి, ఈ ప్రాజెక్టు విజయవంతం కావడానికి సమష్టిగా పని చేయాలని, సంస్థ మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ రాజకీయ మద్దతు, ప్రభుత్వ ప్రోత్సాహం టీజీఆర్టీసీ ఏఐ ప్రాజెక్టుకు మరింత బలాన్ని చేకూరుస్తుంది. టీజీఆర్టీసీ తీసుకున్న ఈ ఏఐ నిర్ణయం కేవలం ఒక సాంకేతిక అప్డేట్ మాత్రమే కాదు, ఇది సంస్థ భవిష్యత్తు దృష్టికి, సిబ్బంది సంక్షేమానికి, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అధికారులు చెబుతున్నారు. ఒకవైపు, 40 వేల మంది సిబ్బంది ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం ద్వారా మానవ వనరుల విలువను పెంచగా, ఆటోమెటిక్ షెడ్యూలింగ్ ద్వారా ప్రజా రవాణాను మరింత సమర్థవంతంగా, ఖర్చు తగ్గించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా చరిత్రలో ఈ ఏఐ అడాప్షన్ ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. మిగిలిన రాష్ట్రాల ఆర్టీసీలకు కూడా ఇది ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది. అధికారులు మంత్రి సూచనలను పాటిస్తూ, ఏఐ పూర్తి సామర్థ్యాన్ని వినియోగిస్తే, టీజీఆర్టీసీ కచ్చితంగా మరింత వేగంగా అభివృద్ధి సాధిస్తుంది అనడంలో సందేహం లేదని అభిప్రాయపడుతున్నారు.

## ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ దిశ :** ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఐడిఓసీ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా రాజకీయ పార్టీలు ఎన్నికలలో పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమలులో వచ్చినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహించరాదని సూచించారు. జిల్లాలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించే వారిపై ఎన్నికల సంగం నిబంధనలు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే నేరుగా కానీ సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా 24 గంటలలో పిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కోడ్ అమలులో ఉన్నందున రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి అనుమతి లేదని వివరించారు. రాజకీయ పార్టీలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించొద్దని సూచించారు. భూపాలపల్లి మున్సిపాల్టీలో ఎన్నికల కోడ్ వర్తించదని కానీ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఫ్లెక్సీలు, పోస్టర్లు, టీవీ యాడ్స్ చేయరాదని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీపీఓ శ్రీలత వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దులు దాటుతున్న సబ్సిడీ బియ్యం..

జయశంకర్ భూపాలపల్లి.: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం స్మగ్లర్లకు వరంలా మారింది. సబ్సిడీ బియ్యం సరిహద్దులు దాటుతున్న రాష్ట్ర సరిహద్దుల్లోని అధికారుల్లో చలనం లేదు. కాళ్ళు లేని బియ్యం స్మగ్లర్ యదేచ్ఛగా పేదల బియ్యంను లారీల్లో తరలిస్తున్న కండ్లున్న అధిక్షరులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నింస్తున్నారు. పిడిఎస్ రైస్ అక్రమ సరఫరాలో సమూల మార్పులు తీసుకొచ్చిన అక్రమ వ్యాపారం మాత్రం ఆగడం లేదు. పొరుగు రాష్ట్రాల్లో దొడ్డు బియ్యానికి ఎక్కువ డిమాండ్ ఉండడంతో ఇంతకాలం స్మగ్లర్లు ఇష్ట రాజ్యాంగా నడిపింది. అయితే రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యం సరఫరా చేసినట్లయితే లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటారని భావించింది రాష్ట్ర ప్రభుత్వం. ఇందులో భాగంగా సన్న బియ్యం సరఫరా చేయడం మొదలుపెట్టింది. ఆహార భద్రతల కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం సరఫరా చేస్తుండడంతో అవి దారి మల్లె అవకాశం ఉండదని వేసిన అంచనాలు మహారాష్ట్రకు చెందిన ఒక బడా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారి తలకిందుల చేసి ప్రభుత్వాన్ని బురిడీ కొట్టించాడు. గతంలో 18 రూపాయలకు కిలో చొప్పున దొడ్డు బియ్యం కొనుగోలు చేసిన అక్రమ వ్యాపారస్తులు సన్నబియ్యాన్ని మాత్రం 24 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్నట్టుగా సమాచారం. సన్నబియ్యానికి పొరుగునే ఉన్న మహారాష్ట్రలో అంతగా డిమాండ్ లేనప్పటికీ తెలంగాణలోని రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం మాత్రం నల్ల బజారుకు తరలిపోతూనే ఉన్నాయి, గతంలో 80 నుండి 90 శాతం దొడ్డు బియ్యం స్మగ్లర్ల ద్వారా రవాణా కాగా ఇప్పుడు 40 శాతం వరకు పిడిఎస్ రైస్ అక్రమ రమణా అవుతున్నట్టుగా సమాచారం. సన్న బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ స్మగ్లింగ్ జరుగుతుందన్న సమాచారం అందుకున్న తెలంగాణ సివిల్ సప్లై విజిలెన్స్ విభాగం అధికారులు మొదట్లో దాడులు చేశారు. రేషన్ దుకాణాలకు చేరాల్సిన సన్న బియ్యం కూడా దారి మల్లుతున్నాయని రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని నిరూపించారు. అయితే ఆ తర్వాత విజిలెన్స్ అధికారులు దాడులు నామమాత్రం కావడంతో నెమ్మదిగా వ్యాపారులు సన్నబియ్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు తమ పావులు కదుపుతున్నారు. మహారాష్ట్రలోని గడ్చిరోని జిల్లా సిరోంచ తాలూకా కేంద్రానికి మంచిర్యాల జిల్లా చెన్నూరు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ ప్రాంతం మీదగా సన్న బియ్యం సరఫరా అవుతున్నట్టుగా ప్రచారం జరుగుతుంది. గతంలో మాదిరిగానే కమిషన్ ఏజెంట్లు ఏర్పాటు చేసుకున్న బడా వ్యాపారస్తుడు వారికి కిలోకు రెండు వరకు కమిషన్ ఇచ్చాడని తెలిసింది. రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న సన్నబియ్యాన్ని సేకరించేందుకు సదరు వ్యాపా రుల నెట్వర్క్ అన్ని గ్రామాల్లో పనిచేస్తునట్టుగా తెలుస్తోంది సరిహద్దులు గ్రామాలు చేరుకున్న రేషన్ బియ్యం గోదావరి నది దాటి సిరోంచకు తరిపోతున్నాయి, మహారాష్ట్రలోని వివిధ పట్టణాలలో బహిరంగంగా మార్కెట్లో విక్రయిస్తున్నట్లు సమాచారం ఆసిఫాబాద్ జిల్లాలోని ఓ ప్రాంతానికి కూడా రేషన్ బియ్యం సేకరిస్తున్నట్టుగా ప్రచారం జరుగుతుంది. మంచి ర్యాలీ ఆసిఫాబాద్ మార్గమధ్యలో ఓ రైల్వే స్టేషన్ సమీపంలో రేషన్ బియ్యం సేకరించి వ్యాపారులు దర్జాగా తమ దందా కొనసాగిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి రేషన్ బియ్యం ఈ ప్రాంతానికి చేరుతున్న తర్వాత వాటి సంచులు మార్చి బహిరంగ మార్కెట్లో 40 రూపాయల కిలో లేదా 45 రూపాయలకు విక్రయిస్తున్నట్టుగా సమాచారం, అయితే మహారాష్ట్రలోని సిరోంచకు తెలంగాణలోనీ మంచిర్యాల ఆసిఫాబాద్ రహదారిలోని రైల్వే స్టేషన్ సమీపంలో రెండు షెల్టర్లు పాయింట్లు కూడా ప్రధాన రహదారులుగా సమీపంలో ఏర్పాటు చేసుకొని దందా కొనసాగిస్తున్నారని తెలిసింది.

## గీత దాటేస్తున్న తెలుగు తమ్ముళ్లు

**విజయవాడ, తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగో సారి బాధ్యతలను చేపట్టారు. అయితే గత మూడు దఫాలుగా ఇలాంటి పరిస్థితిని ఆయన ఎదుర్కొనలేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు చేయి దాటి పోయే పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్యేలు గాడి తప్పుతున్నారు. కూటమిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ తాను వస్తుంటే వాటిని చెడగొట్టేందుకు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తున్నారు. పార్టీ లైన్ తో పాటు నాయకత్వంపై కొంచెం కూడా భయం లేకుండా వ్యవహరిస్తున్నారు. 1999 లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా దగ్గర నుంచి చూసిన వారికి ఇది అర్థమవుతుంది. నాడు మంత్రులు మీడియా సమావేశం పెట్టి మాట్లాడాలన్నా నాటి సీపీఆర్వో విజయ్ కుమార్ ను అడిగి పర్మిషన్ తీసుకోవాలి. అంటే చంద్రబాబు అనుమతితోనే మీడియా సమావేశాలు, అందులో మాట్లాడాల్సిన అంశాలను ప్రస్తావించేవారు. కానీ ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువగా టీడీపీలో కనిపిస్తుంది... కానీ ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు. ఎవరికి వారే యమునా తీరే. ఒకరు ఇద్దరు కాదు.. అనేక మంది ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల కూటమిలోని మిత్రపక్షాల మధ్య వైరం నెలకొనేలా సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారు. కావాలనే చేస్తున్నారా? లేక అవగాహన లోపంతో చేస్తున్నారా? అంటే వాళ్లేమీ కొత్త వారు కాదు. సీనియర్ నేతలు. అన్నీ విషయాలు తెలుసు. వారిలో పార్టీ నాయకత్వంపై ఉన్న అసంతృప్తిని ఇలా తీర్చుకుంటున్నారని అర్థం చేసుకోవాల్సి వస్తుంది. ప్రతిపక్షం లేకపోయినంత మాత్రాన అంత స్వేచ్ఛగా వ్యవహరించాలా? అని చంద్రబాబు మండిపడుతున్నట్లు తెలిసింది. సీనియర్ నేతలే ఇలా వ్యవహరిస్తున్నారంటే పార్టీ క్రమశిక్షణ పట్టుతప్పుతున్నట్లే కనిపిస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. దీంతో త్వరలోనే దీనిపై చంద్రబాబు సీరియస్ గానే నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలిసింది. పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వైఖరి ని కూడా చంద్రబాబు తప్పుపట్టారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారిని తన్నాలన్నట్లుగా వ్యాఖ్యలు చేయడం ఏమిటని చంద్రబాబు సీరియస్ అయ్యారని తెలిసింది. అలాగే ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోషల్ మీడియా పోస్టుల విషయంలో హోంశాఖ తీరు సరిగా లేదంటూ తప్పు పట్టారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన సీఎం... సీనియర్లు కూడా ఇలా మంత్రులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడితే ఎలా అని ప్రశ్నించినట్లు తెలిసింది. కైకలూరు, హిందూపురం ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, నందమూరి బాలకృష్ణ సంవాదంపై కూడా చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయితే ఇటీవల కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు అత్యుత్సాహంతో చేసిన ప్రసంగాలు ప్రభుత్వానికి తలనొప్పులు తెచ్చిపెట్టాయి. కొన్నిచోట్ల శాంతి భద్రతల సమస్యలున్నాయని, మరికొన్ని చోట్ల ఉద్యోగుల ట్రాన్స్ ఫర్ల విషయంలో ఎమ్మెల్యేలు వ్యక్తిగత విషయాలను ప్రస్తావించారు. వారంతా పరోక్షంగా ప్రభుత్వాన్నే విమర్శించారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. కూన రవికుమార్, బొజ్జల సుధీర్ రెడ్డిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. మరోసారి ఇలాంటివి రిపీట్ చేయొద్దని గట్టిగానే చెప్పారట. ముందు జాగ్రత్తలు.. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరే అయింది. మరో మూడున్నరేళ్లపాటు ఎవరు ఏమన్నా కూటమిదే అధికారం. ఒకవేళ కూటమిలో లుకలుకలు వచ్చినా క్లియర్ కట్ మెజార్టీ టీడీపీదే కాబట్టి సీఎంగా చంద్రబాబు స్థానానికి వచ్చిన ముప్పేమీ లేదు. అలాగని ఆయన రిలాక్స్ కావడం లేదు. 2029 నాటికి ఈ పరిస్థితుల్లో ఎలాంటి తేడాలు రాకూడదని ఆయన కోరుకుంటున్నారు. అందుకే ఇప్పట్నుంచి ఎమ్మెల్యేలను కంట్రోల్ లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. క్రమశిక్షణ గీత దాటితే సహించేది లేదంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకరిద్దరు ఎమ్మెల్యేలపై విమర్శలు రావడంతో వారిని పక్కనపెట్టారు చంద్రబాబు. ఇప్పుడు మరికొంతమందిని సెట్ రైట్ చేస్తున్నారు. జగన్ చేసిన తప్పు అదే గతంలో జగన్ హయాంలో కూడా ఎమ్మెల్యేలు కొంతమంది హద్దుమీరు ప్రవర్తించినా ఆయన పట్టించుకోలేదు. సరికదా వారిని మరింత ప్రోత్సహించారు కూడా. మాటల దాడులు, చేతల దాడుల్ని కూడా జగన్ ప్రోత్సహించారని, దానికి తగ్గ మూల్యం 2024 ఎన్నికల్లో చెల్లించుకున్నారనే వాదన ఉంది. ఆ తప్పు కూటమి తరపున 2029లో జరగకూడదనే చంద్రబాబు ఇప్పట్నుంచి ప్రయత్నాలు ప్రారంభిం చారు. పార్టీని, నేతల్ని సెట్ రైట్ చేస్తున్నారు. కూటమి పొందిక విషయంలో కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగానే ఉంటున్నారు. అక్కడక్కడ ఒకరిద్దరు కాస్త గీత దాటినా, వెంటనే ఆ తప్పుల్ని సరిదిద్దుతున్నారు. ప్రస్తుతానికి కూటమి కుదురుగానే ఉంది. ఎన్నికల నాటికి ఏం జరుగుతుందో వేచి చూడాలి ఇది జరిగి ఉండాల్సిన పరిణామం కాదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సభలో పీసీబీ చైర్మన్ మీద ఆరోపణలు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేరునూ చంద్రబాబు ప్రస్తావిస్తున్నట్లు తెలిసింది.



## స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్


జయశంకర్ భూపాలపల్లి, **తెలంగాణ దిశ :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో స్ట్రాంగ్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాల భవనాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశ్రమ పాఠశాలలోని భవనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూము ఏర్పాటుకు కిటికీలు, వెంటిలేటర్లను పూర్తిగా మూసివేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూముకు రంగులు వేయించాలని, విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకొని సీసీ కెమెరాలు అమర్చాలని తెలిపారు. నిరంతరం పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ కొరకు హాల్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఓట్లు లెక్కింపు సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం వర్గానికి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్ట్రాంగ్ రూము, లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, మంథని నియోజకవర్గంలోని ఐదు మండలాలకు కాటారం మండల కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్ట్రాంగ్ రూము లెక్కింపు. కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. స్ట్రాంగ్ రూము ఏర్పాటుకు తక్షణం పనులు మొదలుపెట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, భూపాలపల్లి ఎంపీడీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టమాటా రైతుల కన్నీరు



కర్నూలు : దసరాసమీపిస్తోంది. కూరగాయలతో పాటు నిత్యవసరాల అమ్మకాలు పెరిగాయి. వాటి ధరలు చూస్తుంటే మాత్రం మండిపోతున్నాయి. ముఖ్యంగా టమాటా ధర పాతిక రూపాయల కు పైగానే ఉంది. కానీ ఏపీలో ఆ ప్రాంతాల్లో మాత్రం కిలో 50 పైసలకే దొరుకుతుంది. రూపాయి ఇస్తామంటే రైతులు ఎగబడి ముందుకు వచ్చి అమ్ముతున్నారు. అయితే ధరల స్థిరీకరణ లేకపోవడం, యంత్రాంగం ముందు చూపు లేకపోవడం వంటి కారణాలతో పంట లభ్యమయ్యే చోట తక్కువ ధర పలుకుతోంది. ఇతర ప్రాంతాల్లో మాత్రం అందనంత దూరంలో ఉంది. దీంతో టమాటా రైతు పడుతున్న బాధ అంతా ఇంతా కాదు.ఏపీలో టమాటా పంటకు పెట్టింది పేరు కర్నూలు జిల్లా. జిల్లా వ్యాప్తంగా విరివిగా పండుతుంది టమాట. ప్రస్తుతం పంట అందుబాటులోకి వచ్చింది. దిగుబడి బాగా ఉంది. కానీ ధర మాత్రం పూర్తిగా పడిపోయింది. కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపలేదు. అయితే ధర విషయంలో చేదు అనుభవం ఎదురు కావడంతో రైతులు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. మార్కెట్లో పోసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. టమాటా విక్రయాలు జరపకుండానే ఆరుగాళం కష్టపడే రైతుకు శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదు. పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. ఈ క్రమంలో పంటలు పండించి అప్పుల పాలవుతు న్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో కిలో టమాట పాతిక రూపాయల పై మాటే. కానీ కర్నూలు జిల్లాలో(రైతులు వద్ద టమాటా రూపాయికి కూడా అడగడం లేదు. ఇలా ధరల స్థిరీకరణ లేకపోవడంతో నష్టపోవడం రైతుల వంతు అవుతోంది. కనీసం గ్రామం నుంచి మార్కెట్ కు తీసుకొచ్చేందుకు రవాణా ఖర్చులు కూడా రావడం లేదు. అటువంటప్పుడు పంట సేకరణ ఎందుకు చేయాలని కొందరు.. తెచ్చిన పంటను రహదారుల పక్కనే పారేస్తున్నారు మరి కొందరు. మార్కెట్కు తీసుకువచ్చినవారు వ్యాపారులు తక్కువ ధరకు అడుగుతుండడంతో.. తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. మార్కెట్లో టమాటా పారబోసి నిరసన తెలుపుతున్నారు.

# త్వరలో టీడీపీ కమిటీలు



**గుంటూరు, తెలంగాణ దిశ :** టీడీపీ రాష్ట్ర కమిటీ ఎలా ఉండబోతోంది.. ఎవరెవరికి ఈ సారి అవకాశాలు ఉంటాయి.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు సీఎం చంద్రబాబు త్వరలో టీడీపీ స్టేట్ కమిటీ ఏర్పాటు జరుగుతుందని స్పష్టత ఇవ్వడంతో పార్టీ వర్గాల్లో చర్చ మొదలయింది.. ఆ దిశగా ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సమావేశాలు ముగిసాయి. అసలు తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు ఎలా ఉండబోతున్నాయి? టీడీపీలో సంస్థాగత మార్పులపై చర్చ. తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు..క్రియాశీల పదవులు, మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి చర్చ జరుగుతోంది. ఈ నెలాఖరులోగా మరికొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ అయ్యే అవకాశం ఉంది.. దీంతో పాటు త్వరలో జిల్లా కమిటీలను పూర్తి చేసి ఆ తర్వాత రాష్ట్ర టీడీపీ కార్యవర్గం ఏర్పాటుపై దృష్టి పెట్టనుంది టీడీపీ అధిష్టానం.. ఆ క్రమంలో రాష్ట్ర టీడీపీ కమిటీకి సంబంధించి పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జిల్లా కమిటీలు పూర్తి చేసి వెంటనే స్టేట్ కమిటీలపై దృష్టి పెట్టనున్నారు. యువత, మహిళలకు ఎక్కువగా అవకాశాలు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.. యువతను బాగా ఎంకరేజ్ చెయ్యాలనే అలోచనలో పార్టీ అధిష్టానం ఉందంట. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోందంట.. ఎన్నికల సమయంలో పార్టీకి సేవలు అందించిన వారికి , టికెట్లు రానివారు.. అదే విధంగా మహిళలకు ఈసారి కమిటీల్లో ప్రాధాన్యత దక్కనుంది. కార్యకర్తలుగా కెరీర్ ప్రారంభించి పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నేతలకు అవకాశాలు రానున్నాయి. సీఎం చంద్రబాబు కూడా ఇదే అంశాన్ని నేతలకు చెబుతున్నారు. పార్టీతో పాటు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి గురించి ఆరా. పార్టీ పదవులు తీసుకోడానికి ఎవరెవరు సుముఖత వ్యక్తం చేస్తున్నారు? ఎవరు నామినేటెడ్ పదవులు అడుగుతున్నారనే అంశంపై కూడా హైకమాండ్ స్పష్టత తీసుకుంటోంది. జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు జరిగిన తర్వాత రాష్ట్ర కమిటీపై దృష్టి పెట్టనున్నారు. కొంతమంది నామినేటెడ్ పదవులు కోరుకుంటున్నారు, పార్టీ పదవులు నిర్వహించేందుకు అంత సుముఖంగా లేరు. వీరిని కూడా దృష్టిలో పెట్టుకుని కొన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు. ఆ దిశగా జిల్లాల వారీగా యువ నేతలు, మహిళా నేతల లిస్ట్ రెడీ అవుతోందంట. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోవాలని సూచనలు. ఇదే విధంగా పార్టీని ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని సీఎం పదే పదే చెబుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ పరంగా ముందుకు తీసుకు వెళ్లాలనే విధంగా నేతలకు సూచనలు ఇస్తున్నారు.. పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనాలని నేతలకు చెబుతున్నారు. జిల్లా కమిటీ అయినా రాష్ట్ర కమిటీ అయినా ఇదే రకమైన సూచనలతో ఏర్పాటు జరగనుంది.. త్వరలోనే అన్ని కమిటీలు పూర్తి చెయ్యాలనే ఆలోచనలో టీడీపీ అధిష్టానం ఉందంట.

# లంచాలు తీసుకొని అభివృద్ధి చేస్తున్నా..

## వైరల్ గా మారిన కామెంట్స్

**ఏలూరు, తెలంగాణ దిశ :** ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల తీరు ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు కూటమిలో క్రమశిక్షణను ప్రశ్నిస్తున్నాయి. శాసనసభలో బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. జగన్ హయాంలో సినీ ప్రముఖులు కలిసినప్పుడు జరిగిన పరిణామాలపై స్పందించారు. ఎగతాళిగా మాట్లాడారు. చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో మెగా అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. అయితే ఈ వివాదం పై సీఎం చంద్రబాబు కూడా స్పందించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. సరిగ్గా ఇటువంటి సమయంలో జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రభుత్వ అవినీతితో పాటు ఎమ్మెల్యేల లంచాల పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ప్రముఖ జర్నలిస్టు జాఫర్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తో ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అవినీతితో పాటు ఎమ్మెల్యేల ఆదాయంపై ప్రశ్నించారు. అయితే దీనిపై మనసులో ఉన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు బొలిశెట్టి. తనతో పాటు నూటికి 99 మంది ఎమ్మెల్యేలు ఇలానే చేస్తున్నారు అంటూ ఆయన చెప్పుకు రావడం విశేషం. వాత పెట్టేది మేమే.. వెన్న పూసేది మేమే.. అలాగే ప్రతి అంశంలోనూ డబ్బుల లావాదేవీలు నడుస్తాయని చెప్పుకొచ్చారు. నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయల వరకు లంచాలు వస్తాయని బహిరంగంగానే ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎమ్మెల్యేలకు ఎక్కువగా ఆదాయం సమకూరుతోందని? తనకు కూడా అదే మాదిరిగా వచ్చిందని బొలిశెట్టి నిర్మొహమాటంగా చెప్పడం విశేషం.అయితే ఇటీవల జరుగుతున్న పరిణామాలు కూటమిని ఇరకాటంలో పెడుతున్నాయి. ప్రస్తుతం మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం నడుస్తోంది. ఎమ్మెల్యేలు క్రమశిక్షణతో మెలగాలని మూడు పార్టీల నాయకత్వాలు సూచించాయి. కానీ ఎమ్మెల్యేలు స్వేచ్ఛకు మించి మాట్లాడుతున్నారు. తమ పార్టీలతో పాటు కూటమికి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే బొలిశెట్టి అలా స్పందించేసరికి.. సోషల్ మీడియాలో ఈ అంశం వైరల్ గా మారింది. తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు బొలిశెట్టి శ్రీనివాస్. అప్పట్లో అల్లు అర్జున్ సినిమా విషయంలో సైతం అతిగా స్పందించా రన్న విమర్శ ఉంది. అప్పట్లో హై కమాండ్ గట్టిగానే హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు లంచాలు సహజం అన్నట్లు.. ఏకంగా ఓ మీడియా ఇంటర్వ్యూలోనే బొలిశెట్టి వ్యాఖ్యానించడం వివాదాస్ప దంగా మారుతోంది. మరి దీనిపై జనసేన నాయకత్వం, కూటమి ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.నేను పదవిని అడ్డంపెట్టుకుని లంచాలు తీసుకుంటున్నా..దోచుకున్న సొమ్ముతో అభివృద్ధి చేద్దాం అని సిగ్గులేకుండా చెప్తున్నా నేను..

## ఆలయ పునరుద్ధరణకు భారీ విరాళం

**పెగడపల్లి, తెలంగాణ దిశ :** ఆలయ పునరుద్ధరణకు భారీ విరాళం అందించారు బోయినపల్లి శాంతపురావు సరిత దంపతులు. మండల కేంద్రంలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి పాత బస్తీ హనుమాన్ ఆలయ పునరుద్ధరణ లో భాగంగా స్లాబ్ నిర్మాణం కోసం బోయినపల్లి శాంతపురావు సరిత దంపతులు 2,25,000 రూపాయలను ఆలయ కమిటీకి అందజేశారు. పుట్టిన ఊరు మీద మమకారంతో భక్తితో ఆలయ పునరుద్ధరణ కోసం తనవంతుగా భారీ విరాళం అందశారు. ఈ తరుణంలోనే... శాంతపురావు సరిత దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు ఓరుగలి శ్రీనివాస్,శేఖర్ గౌడ్,పార్థ సారధి, బోగ గోపి,మాదరపు కిషన్ రావు,మాదరపు కరుణాకర్ రావు,గొల్లపల్లి రాం చంద్రం,తదితరులు ఇందులో ఉన్నారు.

# కూటమికి దూరమౌతున్న కాపు వర్గం!

**కాకినాడ, తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. ఏదో ఒక రూపంలో విపక్షానికి కాల కలసి వస్తుందని భావించి ఉంటారు కానీ.. అందులో టీడీపీ నేత, చంద్రబాబు నాయుడు బామ్మర్ది బాలకృష్ణ రూపంలో తమ పార్టీకి హైప్ వస్తుందని వైసీపీ నేతలు ఊహించి ఉండరు. వైసీపీకి ఎటూ దారి తోచని స్థితిలో నందమూరి బాలకృష్ణ ఫ్యాన్ పార్టీకి ఒక మార్గం చూపినట్లయింది. ఇటీవల నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాల్లో చేసిన వ్యాఖ్యలు కూటమి పార్టీలో కలతలు ఎత వరకూ పెడతాయో తెలియదు కానీ, వైసీపీకి మాత్రం కొండంత బలం చేకూర్చాయని చెప్పాలి. జగన్ సైకోగాడంటూ బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు కొంత బాధ కలిగించవచ్చు కానీ, అదే సమయంలో బాలయ్య చిరంజీవి పై చేసిన కామెంట్లు తమకు కలసి వచ్చేటట్లుగా ఉన్నాయని తెగ ఖుషీ ఫీలవుతున్నారు. గతంలో జగన్ పై చేసిన ఆరోపణలన్నీ ఒక్కసారిగా బాలయ్య తెలిసీ తెలియకుండా చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రయోజనం కల్పించాయి. ఎందుకంటే గత ఎన్నికల సమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ జగన్ వద్దకు వెళ్లినప్పుడు తన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవిని అవమానించారని పదే పదే ఆరోపించారు.జగన్ యాటిట్యూడ్ అదేనని, సాక్షాత్తూ చిరంజీవినే అవమానిస్తే ఇక సామాన్యుల మాటేమిటని ప్రశ్నించారు. కానీ అప్పుడు పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను ఖండించని చిరంజీవి నేడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలతో కొంత ఘాటుగానే స్పందించారు. జగన్ తనను సాదరంగా ఆహ్వానించారన్నారు. తనను అవమానించలేదని చిరంజీవి చెప్పడంతో వైసీపీకి పవన్ కల్యాణ్ గతంలో చేసిన ఆరోపణలు అబద్ధమని తేలిపోయింది. మరొకవైపు బాలయ్య చేసిన వ్యాఖ్యలతో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జనసేన నేతలపై కూడా అక్కడ కాపు సామాజికవర్గం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాలకృష్ణ అన్ని మాటలు చిరంజీవిని అన్నప్పటికీ జనసేన మంత్రులు అసెంబ్లీలో ఉండి ఎందుకు ఖండించలేదని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో రాయలసీమలోని బలిజ సామాజికవర్గం నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమవుతుంది. పవన్ కల్యాణ్, నాగబాబు లు కూడా ఈ విషయంపై స్పందించకపోవడంతో పాటు టీడీపీ ముఖ్య నేతలు కూడా కనీసం ఆ వ్యాఖ్యాలపై చిరంజీవికి అనుకూలంగా కామెంట్స్ చేయకపోవడంపై కాపు సామాజికవర్గం నేతలతో పాటు చిరంజీవి అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. సోషల్ మీడియాలో ఇది కనిపిస్తుంది. అందుకే వైసీపీ తమ అధినేతను సైకో అని అన్నప్పటికీ బాలయ్య చేసిన వ్యాఖ్యలతో వాతావరణం తమకు అనుకూలంగా మారిందన్న లెక్కలు వేసుకుంటున్నారు.

## ఉల్లిధరలతో కర్నూలు రైతు దిగాలి

### సాగు పెరిగినా..దక్కని గిట్టుబాటు ధరలు

**కర్నూలు, తెలంగాణ దిశ :** రాష్ట్రంలో ఉల్లి ఘాటు క్రమంగా పెరగాల్సిన ప్రస్తుత సీజన్లో రైతులు దిగాలు పడ్డారు. ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నా, రైతులకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. 1200కు క్వింటా అని ప్రభుత్వం చెప్పినా ఆ ధరలు కూడా రావడం లేదంటున్నారు. గత కొన్ని రోజులుగా ధరలు పతనం అవుతున్నాయి. ఇటీవల 25 రూపాయలు ఉన్న ధరలు ఏకంగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి వర్షాల కారణంగా ఉల్లి సరఫరా ఆగిపోయిందని అంటున్నారు. గతేడాదితో పోలిస్తే మార్కెట్లకు 4-5 వేల క్వింటాళ్ల మేర సరఫరా తగ్గిపోయింది. అయినా రైతులకు మాత్రం ధరలు దక్కడం లేదు. దీంతో హోల్సేల్ ధరే కిలో రూ. 20 నుంచి 25కి చేరింది. కర్నూలు జిల్లాలో మార్కెట్లోకి ఉల్లి ఈ యేడు భారీగా చేరింది. వర్షాల పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు అనుకున్నంత జరిగినా ధరలు మాత్రం పెరగడం లేదని అంటున్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలు, వరదల కారణంగా దిగుబడి తగ్గడంతో ధర కొండెక్కుతుందని భావించారు. దీంతో ఇక్కడి రైతులకు డిమాండ్ వస్తుందని భావించారు. ఈ యేడు దేశంలో ఉల్లి సాగు విపరీతంగాపెరగడంతో ధరలు దిగివచ్చాయి. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి ధర రూ. 10 నుంచి రూ. 15 వరకు మాత్రమే అమ్ముడువతోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో 20 రూపాయలు పలుకుతుండగా ఇది మరింత పెరిగే అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రధానంగా ఉల్లి సాగు గద్వాల, వనపర్తి, మహబూబ్నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, కొంతమేర కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సాగవుతుంది. రాష్ట్రం నుంచి వస్తున్న ఉల్లితో పూర్తిస్థాయిలో అవసరాలు తీరే అవకాశం లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వచ్చేది. సాధారణంగా రాష్ట్ర మార్కెట్లకు మహారాష్ట్రలోని షోలాపూర్, ఔరంగాబాద్, నాసిక్, కర్ణాటకలోని శివమొగ్గ, రాయచూర్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్లోని భోపాల్ నుంచి దిగుమతులు ఉంటాయి. అలాగే ఏపీలోని కర్నూలు నుంచి కూడా ఉల్లి సరఫరా అవుతుంది. అయితే ఈ ఏడాది మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసిన కుండపోత వర్షాలతో ఉల్లి సాగుకు భారీ నష్టం వాటిల్లింది. కానీ కర్నూలు రైతులు విపరీతంగా సాగు చేయడంతో దిగుబడులు పెరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి వ్యాపారులు నిల్వలు పెంచడంలేదు. మొత్తంగా దిగుబడులు పెంచిన కర్నూలు రైతులు ధరలు లేక డీలా పడ్డారు.



# రాజకీయ విలువలు లేని నేతలు !

రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్లు సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియకపోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్దాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకోవడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తన హయాంలో జరిగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్దాంత భావజాలాన్ని కలిగి ఉండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహా యింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్ఎస్లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్దత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచానాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు బిఆర్ఎస్లో చేరగా దానిని బిఆర్ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. ఇలా చేయడంలో కేవలం స్వార్థ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు.అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటున్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉన్నారు. ఏ పార్టీకి కూడా సిద్దాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అధికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్దత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది.

చివరకు సుప్రీంకోర్టు బాల్ను స్పీకర్ కోర్టులో వేసింది. పార్టీ వీడిని వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చి, విచారణ చేశారు. తామంతా బిఆర్ఎస్లోనే ఉన్నామని అంటున్నారు. ఇక ఎపిలోనూ జగన్కు వీరవవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతు న్నారు. అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్దాంతాలు, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయింపుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ది పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్దాంతం. దీనికి ఎక్కడో ఒకచోట తెరపడాలి. పార్టీ ఫిరాయింపులు, అవకాశవాద రాజకీయాలపై ప్రజలు నిలదీయడం అలవాటు చేసుకోవాలి.

# తొక్కిసలాటలు ఎందుకు జరుగుతున్నాయి..?



తమిళనాడులోని కరూర్‌లో నటుడు, టీవీకే అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటలో 38 మంది ప్రాణాలు కోల్పోవడం.. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇదొక్కటే కాదు దేశవ్యాప్తంగా తరచుగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో కుంభమేళా మొదలు ఢిల్లీ రైల్వేస్టేషన్, గోవా, ఆర్సీబీ విజయోత్సవ వేడుకల్లో తొక్కిసలాట జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. సముద్రం ఉప్పొంగలేదు, అగ్ని కీలలు ఎగసి పడలేదు, గాలివాన బీభత్సం సృష్టించలేదు, ఏ వాహనానికి ప్రమాదం జరగనూ లేదు. కానీ ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే 38 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. తమిళనాడులోని కరూర్‌లో నటుడు, టీవికే పార్టీ అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాట అంతులేని విషాదం మిగిల్చింది. ఈ ఘటనలో మరో 50 మందికి పైగా గాయాలపాలయ్యారు. మృతుల్లో పిల్లలు కూడా ఉండటం గుండెలను పిండేస్తోంది. అయితే ఇది ఎక్కడో ఒక చోట, ఎప్పుడో ఒకసారి జరిగిన ఘటన కాదు. ఈ ఏడాది జనవరి మొదలు ఇప్పటి దాకా.. దేశవ్యాప్తంగా జరిగిన తొక్కిసలాటల్లో అనేక మంది మృత్యువాతపడ్డారు. వేడుకగా నిర్వహించే కార్యక్రమాలే.. మృత్యుకూపాలుగా మారుతుండటంపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2025 జనవరిలో మహాకుంభ మేళాలో తొక్కిసలాట జరిగింది. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా పవిత్ర స్నానాలు ఆచరించడానికి భక్తులు వచ్చిన క్రమంలో తొక్కిసలాట జరిగి 30 మంది మృతిచెందారు. 60 మందికిపైగా క్షతగాత్రులయ్యారు. ఆ తర్వాత ఫిబ్రవరిలో ఢిల్లీలోని రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో మహిళలు, పిల్లలు సహా 18 మంది చనిపోగా మరో 20 మందికిపైగా గాయపడ్డారు. మేలో గోవాలోని శ్రీ లైరై దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు, జూన్‌లో ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ గెలిచిన సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద చేపట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 33 మంది గాయపడ్డారు. ఇదే నెల.. పూరి రథయాత్రలో ముగ్గురు చనిపోయారు. సెప్టెంబర్ 27న కరూర్‌లో 8 మంది పిల్లలతో సహా 38 మంది తొక్కిసలాటకు బలయ్యారు. అప్పటివరకు ఆహ్లాదంగా ఉన్న ప్రదేశాలు.. తొక్కిసలాటతో మృత్యుకూపాలుగా మారుతున్నాయి. దీనికి సాధారణంగా.. క్రౌడ్‌లో ఉండే ప్యానిక్ కారణం అని నిపుణులు చెబుతున్నారు. అయితే ఫోరెన్సిక్ సమీక్షలు, పరిశోధనల వివరాల ప్రకారం తొక్కిసలాటలకు ముఖ్య కారణం.. ప్రమాదకర రీతిలో జన సాంద్రత ఉండటమే అని తెలుస్తోంది. ఒక చదరపు మీటర్ ప్రదేశంలో సాధారణంగా 5-7 మంది ఉండాల్సింది.. అంతకంటే ఎక్కువగా కుక్కినట్లుగా ఉండటం, కాలు కదిపే అవకాశం కూడా లేకపోవడం వల్ల.. తో పరిస్థితి దగజారుతోంది. మనం నీళ్లను చిన్నగా తాకితే ఎలా అలలు ఏర్పడతాయో.. మొత్తం ప్యాక్డ్‌గా ఉన్న జనాన్ని ఎవరైనా చిన్నగా తోసినా.. అది పలు రెట్లు పెరిగి కిందపడిపోతారు. అనంతరం ఇతరులు ప్యానిక్ అవుతూ.. అటు ఇటు పరుగెడుతూ తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో కింద పడిపోయిన వారు.. మిగతా వాళ్ల కాళ్ల కింద చిక్కుకుపోయి, ఊపిరాడక ప్రాణాలు కోల్పోతారు. రాజకీయ పార్టీల సభలు, సినిమా వేడుకలు, రవాణా ప్రాంతాల్లో ఇలాంటి తొక్కిసలాటలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాల్లో కొన్ని సందర్భాల్లో పుకార్లు ప్యానిక్‌ను సృష్టిస్తున్నాయి. అది తొక్కిసలాటలకు దారి తీస్తోంది. క్రౌడ్ కంట్రోల్ విషయంలో నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సరైన ఎంట్రీ, ఎగ్జిట్ ప్లానింగ్.. కార్యక్రమం జరిగే ప్రదేశంలో లైనింగ్స్, బ్యారికేడ్లు లేకపోవడం తొక్కిసలాటలకు దారితీస్తోంది. ఇక జనం ఎక్కువగా వచ్చే ఈవెంట్లలో క్రౌడ్ మేనేజర్లను మోహరించడం లేదు. కొన్ని సందర్భాల్లో పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకునేందుకు వారికి ట్రైనింగ్, అనుమతి ఇవ్వడం లేదు. ఒకవేళ వలంటీర్లను నియమించినా.. వారికి ప్రమాదకర జనసాంద్రత గురించి అవగాహన లేక క్రౌడ్‌ను కంట్రోల్ చేయలేకపోతున్నారు. ఫలితంగా తొక్కిసలాటలకు దారితీస్తోంది. వివిధ కార్యక్రమాల్లో లీడర్లు, పూజలు, దర్శనం అంటూ.. జనాలను ఎక్కువ సమయం వెయిట్ చేయిస్తున్నారు. తాజాగా కరూర్‌లో విజయ్ కోసం కూడా అభిమానులు దాదాపు 6 గంటలు ఎదురుచూడాల్సి వచ్చింది. ఇలా జరిగినప్పుడు ప్రజల్లో అసహనం పెరుగుతుంది. కుంభమేళా లాంటి ప్రదేశాల్లో సీసీటీవీలు, క్రౌడ్‌ను సూచించే సెన్సార్లు ఏర్పాటు చేసినా.. అవి ఇచ్చిన డేటా ఆధారంగా నిర్ణయం తీసుకోవడంలో నిర్వాహకులు విఫలం అయ్యారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే.. అంబులెన్స్‌లు రావడానికి, జనాలు పారిపోవడానికి సరైన మార్గాలు ఉండటం లేదు. ఇంత మంది ప్రాణాలు తీస్తున్న ఇలాంటి తొక్కిసలాటలను సీరియస్‌గా పరిగణించాలి. అవసరమైతే నిర్వాహకులు పటిష్ట భద్రత చర్యలు తీసుకునేలా చట్టాలు రూపొందించాలి. ఆర్సీబీ ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం క్రౌడ్ కంట్రోల్ బిల్ 2025 తీసుకొచ్చింది. రాజకీయ, సినిమా, మతపరమైన కార్యక్రమాలకు అనుమతులు ఇచ్చేటప్పుడు.. నిర్వాహకులకు.. వారు తీసుకోవాల్సిన భద్రత చర్యల గురించి వివరించాలి. అంతర్జాతీయంగా అమలులో ఉన్న భద్రత ప్రమాణాలు పాటించేలా చేయాలి. లేదంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించాలి. కార్యక్రమం ఏర్పాటు చేసే ప్రదేశానికి అనుగుణంగా జన సమూహానికి (అంచనాలు కాదు, శాస్త్రీయంగా లెక్కించాలి) అనుమతించాలి. అలాగే ఇండిపెండెంట్ నిపుణులు ధ్రువీకరించిన క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్లను నిర్వాహకులు అధికారులకు ముందే సమర్పించేలా చర్యలు చేపట్టాలి. ఇలాంటి కార్యక్రమాల్లో మన భద్రత కేవలం నిర్వాహకులపై మాత్రమే లేదు. మన గురించి కూడా మనం జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలాంటి కార్యక్రమాలకు వెళ్లాలనుకుంటున్న వారు.. వీలైతే ముందుగా లేదా ఆలస్యంగా వెళ్లాలి. జనం ఎక్కువగా ఉన్నప్పుడు ప్రశాంతంగా ఉండాలి, ఎవరినీ ముందుకు తోయకూడదు. ఈవెంట్లలో బయటకు వెళ్లే దారులు ఎటు వైపు ఉన్నాయో తెలుసుకోవాలి. అనూహ్యంగా తొక్కిసలాటలో చిక్కుకున్నప్పుడు.. చేతులు చెస్ట్‌పై పెట్టుకోవాలి. ఇలా చేస్తే ఊపిరి తీసుకోవచ్చు. ఒకవేళ కింద పడిపోతే.. తల, మెడ కవర్ అయ్యేటట్లు చేతులు అడ్డుపెట్టుకుని ముడుచుకుపోవాలి. వీలైనంత త్వరగా పైకి లేచేందుకు ప్రయత్నించాలి. మతపరమైన కార్యక్రమం అయినా, రాజకీయ ప్రచార సభ అయినా, సినిమా ఈవెంటైనా.. అధిక సంఖ్యలో జనంపాల్గొంటారు. ఇలాంటి భారీ సమావేశాలకు భారత్ ప్రసిద్ధి. అయితే ఇలాంటి కార్యక్రమాల్లో నిర్వహణ లేమితో తొక్కిసలాటలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలా జరగకుండాఉండాలంటే.. నిర్వాహకులు జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలి. సరైన సౌకర్యాలను ఏర్పాటు చేసి జనం భద్రతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. క్రౌడ్ మేనేజర్లకు సరైన శిక్షణ ఇవ్వాలి. ఇక కరూర్ ఘటనను దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు ఒక మేల్కొలుపుగా పరిగణించి పటిష్ట చర్యలు చేపట్టాలి. ప్రభుత్వాలు మెరుగైన చట్టాలను రూపొందించాలి. ఎక్కువమంది ప్రజలు హాజరయ్యే సభలు, కార్యక్రమాలకు.. సరైన ప్లానింగ్ ఉంటేనే అనుమతులు ఇవ్వాలి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్తులో కరూర్ లాంటి దుర్ఘటనలను నివారించడానికి వీలవుతుంది.

# ఏపీలో 18 నగరవనాలు

**అనంతపుర, తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కేంద్రానికి కీలక ప్రతిపాదన చేసింది. రాష్ట్రంలో కొత్తగా 18 నగర వనాలను ఏర్పాటు చేయాలని కోరింది. అన్ని నియోజకవర్గాల్లో నగర వనాలు ఉండాలని ప్రభు త్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యం దిశగా ఇప్పటికే పనులు జరిగాయి. ఇప్పటివరకు 54 నియోజకవర్గాల పరిధిలో 61 పార్కులకు అనుమతి లభించింది. వీటిలో 18 పార్కులను ఇప్పటికే ప్రజల కోసం ప్రారంభించారు. మరో 10 పార్కులు ప్రారంభోత్సవా నికి సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన 33 చోట్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. కేంద్రం ఆమోదం తెలిపిన వెంటనే 11 జిల్లాల పరిధిలోని 14 నియోజకవర్గాల్లో ఈ పార్కులను ఏర్పాటు చేస్తారు. ఇది రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచే పెద్ద ప్రణాళికలో భాగమని చెబుతున్నారు అధికారులు. ఇప్పటివరకు మంజూరైన వాటికి అదన ంగా, ఇప్పుడు మరో 18 నగర వనాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. ఈ కొత్త పార్కులను శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, నెల్లూ రు, తిరుపతి, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప జిల్లాల్లో ఏర్పాటు చేయ నున్నారు. ఇప్పటి వరకు అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ,కాకినాడ, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో ఒక్క నగరవనం కూడా ఏర్పాటు కాలేదు. మాచర్ల ప్రజలుఈ జిల్లాల్లో నగర వనాల కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలపై కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు ప్రతిపాదనలు పంపాలని ఇటీవల అటవీ శాఖ ఆయా జిల్లాల కలెక్టర్లను కోరింది.

# వైఎస్ షర్మిల వ్యాఖ్యలు దురదృష్టకరం

## హిందూమతాన్నికించపరిచేలా మాట్లాడడం దారుణం

## మండిపడ్డ దేవాదాయ శాఖ మంత్రి ఆనం విమర్శలు

**నెల్లూరు, తెలంగాణ దిశ :** గడిచిన ఐదేళ్లలో దేవాదాయశాఖ ఎక్కడ ఉందో అర్థం కాలేదని.. భగవంతుడికి భద్రత లేకుండా పాలన సాగిందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురా లు వైఎస్ షర్మిల విమర్శలు బాగోలేవని... మతాన్ని తప్పుపట్టే విధంగా ప్రకటన చేయడం దురదృష్టకరం, బాధాకరమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇద్దరు బిడ్డలు హిందూమతాన్ని విమర్శించడం బాధాకరమన్నారు. హిందూ మతాన్ని కించపరిచేలా రాష్ట్రంలో జగన్ పాలన సాగిందని వ్యాఖ్యలు చేశారు. హిందూధర్మాన్ని సనా తన ఆచారాలు మరిచిపోయారన్నారు. ఆలయాలకు బదులుగా టాయిలెట్లు కట్టమంటూ కించపరిచే విధంగా మాట్లాడటానికి సి గ్గుగా లేదా అంటూ అయ్యారు. 1000 ఆలయాలు కట్టిస్తామని తాము చెబితే, షర్మిల టాయిలెట్లు కట్టమని మాట్లాడటం హిందు వులని కించపరిచడమే అని అన్నారు. 'మీ భావం అర్థంకావడం లేదు. సుపరిపాలనలో అన్ని కులాలను గౌరవిస్తాం అని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. అంతర్వేదిలో రథం కాల్చివేశారని.. నాయుడుపేటలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు. అనేక దుర్మార్గాలు చేశారని... సనాతన ధర్మాన్ని మంట కలిపారని విమర్శించారు. ప్రస్తుతం అందరూ పవిత్రంగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. దేవాదాయ శాఖ పరిరక్షణ కోసం కంకణం కట్టుకుని పని చేస్తున్నామన్నారు. విజయవాడ దుర్గా ఆలయంలో దేదీప్యంగా పూజలు జరుగుతున్నాయని.. భక్తులకు వసతులు కల్పిస్తున్నామని చెప్పారు.

# 15 నెలల కాలంలోనే రూ.10,600 కోట్లు

**తిరుమల, తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తోంది. తాము అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ. 10,600 కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో 50 వేల గదులు, 10 వేల హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తిరుపతి, అన్నవ రం వంటి ప్రాంతాలను వివాహ వేదికలుగా మార్చడంతో పాటు, బౌద్ధ స్థలాలను అభివృద్ధి చేయడమే కాక 100 ఆలయాల్లో టెంట్ సిటీలు అభివృద్ధి చేయబోతున్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే పర్యాటక రంగంలో భారీగా పెట్టుబడులు వచ్చాయని.. రాష్ట్రాన్ని పర్యాటక రంగానికి గమ్యస్థానంగా మారుస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విజయవాడలో నిర్వహించిన పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే సుమారు 103 పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పందాలు చేసుకున్నామని.. రూ.10,600 కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చామని తెలిపారు. అలానే రానున్న రోజుల్లో 50 వేల గదులు, 10 వేల హోం స్టేలను అందుబా టులోకి తీసుకురాబోతున్నట్లు తెలిపారు. ఈ సదర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రానున్న భవిష్యత్తు అంతా పర్యాటక రంగం మీదనే ఆధారపడి ఉండబోతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని 2024-29 పర్యాటక విధానం తీసుకొచ్చాం.. రాయితీలు అందిస్తామని తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో పర్యాటక రంగంలో ఎకో సిస్టమ్‌ని తీసుకొస్తామని తెలిపారు. ఈ రంగంలోని అన్ని సర్వీసులను కృత్రిమ మేధకు అనుసంధానిస్తామని తెలిపారు. అలానే స్మార్ట్ టూరిజం యాప్‌ను కూడా తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయి.. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. దీనిలో భాగంగా అరకువ్యాలీ, విశాఖ, తిరుపతి, రాయలసీమ, కోనసీమలో ఉన్న హోంస్టేలను వినియోగించుకుని.. ఆ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. పర్యాటక రంగం వల్ల వ్యక్తిగత ఆదాయంతో పాటు తలసరి ఆదాయం కూడా పెరుగుతాయని చెప్పుకొచ్చారు. అమెరికాలో కేవలం పర్యాటక రంగం వల్ల 2.36 ట్రిలియన్ డాలర్ల ఆదాయం వస్తుండగా.. మన దేశంలో మాత్రం 231 బిలియన్ డాలర్లు మాత్రమే వస్తుంది అన్నారు. ప్రతి రోజు లక్షల మంది తిరుమలకు వస్తున్నారు. అయితే వారు కేవలం దర్శనం చేసుకుని.. ఒక్కరోజు ఉండి వెళ్లి పోతున్నారు. అలా కాకుండా వారు తిరుపతిలోనే కనీసం మూడు రోజులు ఉండేలా కార్యక్రమాలు రూపొందిచబోతున్నాము. అనలానే తిరుపతి, అన్నవరం ప్రాంతాలను వివాహ వేదికలుగా మార్చబోతున్నాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. పర్యా టక రంగం అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో 40 బౌద్ధ స్థలాలు అభివృద్ధి చేయడమే కాక.. 100 ఆలయాల్లో టెంట్ సిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. అలానే కేంద్ర ప్రభుత్వం 422 కోట్లతో 8 పర్యాటక ప్రాజెక్టులు మంజూరు చేసిందన్నారు. వీటిని పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# కూటమిలో కుంపట్లు..!




**తిరుపతి, తెలంగాణ దిశ :** ఆ ఎమ్మెల్యేను వదల బొమ్మాళి అంటూ ఆ మహిళా నేత వెంటాడుతోందా? ఇప్పటికే టీజర్ చూపించిన అమె? ఇప్పుడు ట్రైలర్ సైతం వదలడంతో ఆ నియోజకవర్గ కూటమి నేతల్లో హాట్ హాట్ గా చర్చలు నడుస్తున్నాయా? ఇప్పుడే ఇలా ఉంటే త్వరలోనే అసలు సినిమా చూపిస్తానంటూ ఆమె చెప్పడం వెనుక అంతర్యమెంటి? ఆ నియోజకవర్గంలో అసలు ఏం జరగబోతోంది. వదల బొమ్మాళి అంటూ ఆ ఎమ్మెల్యేను వెంటాడుతున్న ఆ మహిళ నేత ఎవరు? తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇప్పుడు ఓ లేఖ కూటమి నేతలను తెగ భయపెడుతోందట. ఎన్నికల ముందు నుంచే హాట్ హాట్ గా ఈ నియోజకవర్గంలో రాజకీయాలు నడిచాయి. పొత్తులో భాగంగా సీటు ఎవరికి వస్తుందన్న పంచాయితీ.. తెగేదాకా లాగిన కూటమి పార్టీ పెద్దలు.. చివరికి టీడీపీకే సీటు కేటాయించడంతో బొజ్జల సుధీర్ రెడ్డి పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందారు. అంతవరకు బాగానే ఉన్న ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోజు నుంచి కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా పరిస్థితి నెలకొంది ముఖ్యంగా టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సుధీర్ రెడ్డికి అప్పటి జనసేన పార్టీ ఇన్చార్జిగా ఉన్న వినూత కోట దంపతులకు మధ్య తీవ్రస్థాయిలో అంతర్గత విభేదాలు నెలకొన్నాయనేది బహిరంగ రహస్యమే. ఊహించని రీతిలోకారు డ్రైవర్, పీఏ కూడా అయిన రాయుడి హత్య కేసులో వినూత దంపతులు జైలుపాలయ్యారు. తర్వాతపార్టీ సైతం ఆమెను జనసేన నుంచి బహిష్కరించింది. జైలుకు వెళుతున్న సమయంలో రాయుడు హత్యకు, ఇలా జైలు పాలు అవ్వడానికి కారణం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు వినూత భర్త చంద్రబాబు. కొన్ని రోజుల తర్వాత వినూత బెయిల్ పై బయటికి వచ్చారు. తర్వాత ఆమె ఏం మాట్లాడకపోవడం పోవడంతో ఇక అంతా సద్దుమణిగిందిలే అనుకున్నారు. కానీ తాజాగా శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ ఎంపిక వ్యవహారం మాత్రం జనసేనలో చిచ్చు రేపింది. ఈ దఫా నేరుగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు వినూత బహిరంగ లేఖ రాసి, ఆయన్ని నిలదీయడం తీవ్ర చర్చనీయాంశమైంది. తనపై కుట్ర చేసి, జైలుకు పంపడంలో సాయిప్రసాద్ ప్రధాన పాత్ర పోషించారని వినూత రాజకీయ బాంబ్ పేల్చారు. కొట్టే సాయి ప్రసాద్‌కు పదవి ఇవ్వడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని, త్వరలో అన్ని ఆధారాలతో మీడియా ముందుకు వస్తానని ఆమె లేఖ రాసి మరోసారి సంచలనానికి తెరలేపారు. ఆమె ఆవేదన అటు ఉంచితే చివరిలో త్వరలోనే తనకు జరిగిన అన్యాయంపై పూర్తి ఆధారాలతో మీడియా ముందుకు వస్తాను అని ప్రకటించడం శ్రీకాళహస్తి కూటమి నేతల్లో కొందరి నేతలకు కంటిమీద కునుకు లేకుండా చేసిందట? ఇప్పటికే తాము ఇలా హత్య చేసేంతవరకు వెళ్లడానికి కారణం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అని ప్రకటించిన వినూత దంపతులు ఇప్పుడు తాజాగా కొట్టే సాయి సైతం సుధీర్ రెడ్డికి అనుచరుడే అనే లాగా లేఖలో ప్రస్తావించడంపై మరింత చర్చకు దారి తీసింది. రాయుడు ఆడియో మెసేజ్ లు, వీడియోలు, కాల్ డేటా సైతం ఉన్నాయని అంటున్నారట. ఇప్పుడు వాటిని అస్త్రాలుగా ప్రయోగించడానికి సిద్ధమవుతున్నారని ప్రచారం గట్టిగానే నడుస్తుందట? దీంతో ఎమ్మెల్యే అనుచార్లలోనూ టెన్షన్ మొదలైనట్టుగా సమాచారం? ఒకవేళ ఆమె గనుక వదల బొమ్మాళి అంటూ సుధీర్ రెడ్డికి సంబంధించిన వ్యవహారంపై తగిన ఆధారాలతో ముందుకు వస్తే ఏంటని చర్చలు శ్రీకాళహస్తి పొలిటికల్ సర్కిల్లో హాట్ హాట్ గా మారాయట. ఒకవేళ అదే జరిగితే మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి కాళహస్తి కూటమినేతల వ్యవహారం చర్చగా మారే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట పార్టీ సీనియర్ నేతలు.

# యాస్పిరేషన్ పారా మీటర్లు సక్రమంగా నమోదు చేయాలి..



**జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ దిశ :** యాస్పిరేషన్ పారా మీటర్లు పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయంలో పలిమెల, మహాముత్తారం మండలాల యాస్పిరేషన్ పారా మీటర్లు నమోదుపై సమీక్షా సమా వేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాస్పి రేషన్ ఇండికేటర్స్ నమోదు ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండాలని, ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్టమైన సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విద్య, వైద్య ఆరోగ్యం, ఉద్యాన, వ్యవసా యం,మహిళాశిశు సంక్షేమం వంటి విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసి, గ్రామ స్థాయిలో డేటా నమోదు లో ఎలాంటి లోపాలు, వ్యత్యాసం రాకుండా ఖచ్చితత్వం వుండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా, వసతులు, అభివృద్ధి సూచికలు, శిశు, మాతృ ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు, పంటల ఉత్పాదకత వంటి అంశాలను సమగ్రంగా నమోదు చేసి, సమయానికి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సీపీఓ బాబూరావు, డిఆర్డీఓ బాలకృష్ణ, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమార స్వామి, మహిళా, శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరీ, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉద్యానవనశాఖ అధికారి సునీల్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, యాస్పిరేషన్ ఫెలో పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనం ధ్వంసం.. ఫారెస్ట్ శాఖకి సమాచారం

**ఆలేర, తెలంగాణ దిశ :** పల్లె ప్రకృతి వనాన్ని నరికి వేసిన సంఘటన ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జరిగింది. గత ప్రభుత్వం హయాంలో పర్యావరణ పరిరక్షణ కోసం కొలనుపాక గ్రామంలో దుర్గమ్మ గుడి వద్ద 2020 సంవత్సరంలో పల్లె ప్రకృతి వనాన్ని ఎకరం ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేశారు. వీటిలో పూల మొక్కలు, చల్లదనాన్నిచ్చే పూల మొక్కలు నాటి చుట్టూ ఫెన్సింగ్ వేసి పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు చెట్లను కోసే మిషన్ల సహాయంతో ప్రకృతి వనంలోని "కోర్ కార్పస్ " అనే చెట్లను నరికివేసి వాటిని డీసీఎంలో తరలించేందుకు యత్నించారు. దీంతో విషయం తెలుసుకున్న కొలనుపాక గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి అడ్డుకున్నారు. కొంతమంది గ్రామస్తుల ఫిర్యాదుతో సమాచారం అందుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డిని దిశ వివరణ కోరగా కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు పల్లె ప్రకృతి వనాన్ని ధ్వంసం చేసి నరికి వేసింది నిజమేనని తెలిపారు. తదుపరి చర్య నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తామన్నారు.

# సినిమా..

## 95 శాతం ఒరిజినల్.. చిరంజీవి సినిమాపై హైప్ పెంచేస్తున్న అనిల్ రావిపూడి



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి మన శంకర ప్రసాద్‌గారు సినిమాతో అభిమానులకు కావాల్సిన ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు రెడీ అవుతున్నాడని తెలిసిందే. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో రాబోతున్న ఈ సినిమాలో వినోదం ఏ రేంజ్‌లో ఉండబోతుందో ఫస్ట్ గ్లింప్స్‌తోనే హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్ అనిల్ రావిపూడి. కాగా గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో అనిల్ రావిపూడి చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట రౌండప్ చేస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. సాధారణంగా సీనియర్ హీరోలను సిల్వర్ స్క్రీన్‌పై స్లిమ్‌గా చూపించేందుకు కొన్ని సందర్భాల్లో వీఎఫ్ఎక్స్ వాడుతుంటారని తెలిసిందే. ఈ సినిమాలో మాత్రం అలాంటిదేమి వినియోగించలేదు. మన శంకర ప్రసాద్‌గారు గ్లింప్స్‌లో మీరు చూస్తున్న చిరంజీవి విజువల్స్ 95 శాతం ఒరిజినల్‌వేనని.. చిరంజీవి సార్ ఇలా స్లిమ్, సూపర్ యాక్టివ్‌గా కనిపించేందుకు చాలా కష్టపడ్డారని చెప్పుకొచ్చాడు అనిల్ రావిపూడి. చిరంజీవిని సూట్ లాంటి క్లాసీ దుస్తుల్లో ఉండటమంటే తనకు చాలా ఇష్టమన్నాడు అనిల్ రావిపూడి. ఇది కేవలం శాంపిల్ మాత్రమే..

మీ అందరికీ ఇంకా స్టఫ్ రెడీ అవుతోంది. తాజా లుక్ విషయంలో క్రెడిట్ కేవలం చిరంజీ వికే ఇస్తానన్నాడు అనిల్ రావిపూడి. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హెూం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కి స్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్,బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తునాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండ గా.. విడుదల తేదీపై క్లారిటరావాల్సిఉంది. చిరంజీవి బింబిసార ఫేంమల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో నటిస్తోన్న విశ్వంభర షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే కాన్సెప్ట్ పోస్టర్ విడుదల చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. సోషియా ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాలో త్రిష ఫీమే లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## సమంతతో 200 కోట్ల ఎక్స్ పెరిమెంట్..?

సౌత్‌స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 1ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. కెరీర్ లో కొంత బ్యాడ్ టైం.. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్ధవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కి నెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. సమంత లీడ్ రోల్ లో రక్త్ బ్రహ్మండ్.. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్ బ్రహ్మండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండబోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది. సమంతతో



అంతబడ్జెట్‌తో సీరీస్ అంటే రిస్క్ అనే చెప్పొచ్చు. కానీ సబ్జెక్ట్ మీద ఉన్నకాన్ ఫిడెన్స్ తో ముందుకెళ్తున్నారట. త్వరలోనే ఈ సీరీస్ కు సంబంధించిన అప్డేట్ బయటకు వస్తుంది.

## ఇకపై సింగిల్ గానే..!

సీనియర్ నటి మనీషా కోయిరాలా జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఒకప్పుడు హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగారు. బాలీవుడ్ సినిమాల్లో తనదైన ముద్ర వేసిన నటి. ఒకే ఒక్కడు, క్రిమినల్‌లాంటి చిత్రాలతో తెలుగు లోనూ అంతే ఫేమస్ అయ్యారు. ఇలా సంచలనమైన మనీషా జీవితం ఒక్క సారిగా కుదుపులకు లోనైంది. మహమ్మారి క్యాన్సర్ బారిన పడటం తిరిగి కోలుకోవడం తెలిసిందే. వ్యక్తిగత జీవితంలోనూ మనీషా ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. నటిగా ఫాంలో ఉన్న సమయంలో రిలేషన్స్ షిప్స్ విషయం లోనూ మనీషా పేరు అంతే హైలైట్ అయింది. నానా పటేకర్ తో కలిసి అగ్ని సాక్షి సినిమా చేస్తోన్న సమయంలో అతడితో ప్రేమలో పడిందన్నది ఓ సంచలనం. దీంతో పెళ్లైన నానా పటేకర్ తో ప్రేమాయణం ఏంటని తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. అటుపై సౌదాగర్ సినిమాలో నటించిన వివేక్ ముష్రాన్ తోనూ సంబంధం ఉందని ప్రచారం జరిగింది. వాళ్లిద్దరి అనంతరం మార్కెట్ సినిమా సమయంలో ఆర్యన్ వేద్ తోనూ రిలేషన్ షిప్ లో ఉందని అప్పటి బాలీ వుడ్ మీడియా కోడై కూసింది. హుస్సేన్ బాబాయ్ గా పేరొందిన డీజే హుస్సేన్, నేపాల్ లోని ఆస్ట్రేలియా అంబా సిడర్ క్రిస్పిన్ కొనరాయ్, లండన్ వ్యాపారి సిసిల్ అంథోనీ, అమెరికన్ స్పోర్ట్స్ కౌన్సిలర్ క్రిస్టోఫర్ డోరిస్ లాంటి పేర్లు నేపాలీ బ్యూటీ ప్రయాణంలో తెరపైకి వచ్చిన పేర్లు. ఇవన్నీ ముగిసిన అనంతరం 2010 లో సామ్రాట్ దహాయ్ తో వివాహం అంతే సంచలనం. ఆ బంధం కూడా ఎంతో కాలం నిలువ లేదు. పెళ్లైన రెండేళ్లకే విడిపోయారు. అటుపై క్యాన్సర్ బారిన పడటం తిరిగి కోలుకోవడం తెలిసిందే. ఈ మొత్తం ప్రయాణంలో సరైన జీవితం కానిది ఏది?అంటే రిలేషన్ షిప్స్ లో ఉన్నది గానే మనీషా కోయి రాలా పేర్కొంది. రిలేషన్ షిప్స్ కారణంగా చాలా సమయం వృద్ధా చేసుకు న్నానని తెలిపింది. వ్యక్తిగత...వృత్తిగత జీవితాలపై ఆ



ప్రభావం పడిందన్నారు. ప్రస్తుతం సింగిల్‌గా ఉన్నా నని..ఇదే ఎంతో సంతోషంగా ఉందన్నారు. అప్పుడప్పుడు ఒంటరి అన్న భావన కలిగినా? ఆ ఆలోచన నుంచి బయటకు వస్తే ఇదే ఉత్తమమైన జీవితంగా పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరి జీవితంలో ఓ బ్యాడ్ ఫేజ్ ఉంటుందని...తన జీవితంలో రిలేషన్ షిప్స్ సహా అనారోగ్య కారణాలుగా తల్లికిం దులైందని తెలిపారు.

## షాపింగ్ మాల్ ఓపెనింగ్స్‌కి కూడా కమిట్‌మెంట్స్ అడుగుతారు..



సినీ ఇండస్ట్రీకి సంబంధించిన సమస్యలలో కాస్టింగ్ కౌచ్ సమస్య ఒకటి. ఇటీవలి కాలంలో దీని గురించి ఎక్కువగా మనం వింటున్నాం. పలువురు నటీమణులు పలు సందర్భాలలో కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడుతూ వార్తలలో నిలుస్తుంటారు. ఒకప్పుడు లైంగిక వేధింపుల గురించిఎవ్వరు అంతగా మాట్లాడలేదు కాని ఈ మధ్య మాత్రం ధైర్యంగా మీడియా ముందుకు వచ్చి తాము ఎదుర్కొన్న సమస్యలను బయట పెడుతున్నారు.. తాజాగా ఓ హీరోయిన్ ఇండస్ట్రీలో చాలా మంది కమిట్మెంట్స్ అడుగుతారని.. సినిమా ఛాన్స్‌ల కోసమే కాదు షాపింగ్ మాలఓపెనింగ్స్ కు కూడా కమిట్మెంట్ అడుగుతారని చెప్పి పెద్ద బాం బ్ పేల్చింది. సునీల్ హీరోగా నటించిన

భీమవరం బుల్లోడు సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఎస్తేర్ నోరోన్హా అందరికి గుర్తుండే ఉంటుంది. ఈ అమ్మడు 2013లోపూరి జగన్నాథ్ తమ్ముడు సాయిరా మ్ శంకర్ హీరోగా నటించిన '1000 అబద్దాలు చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. అయితే ఈ మూవీతో ఈ అమ్మడుకు అంత గుర్తింపు రాలేదు. ఆ తరువాత 'భీమవరం బుల్లోడు'సినిమాలో నటించి.. ఓ మాస్తరు విజయాన్ని అందుకుంది. అయితే ఎస్తర్ నోరోన్హా కు అనుకున్న స్థాయిలో

అవకాశాలు అయితే రాలేదు. జయ జానకి నాయక,జులియెట్ లవర్ ఆఫ్ ఇడియట్ ఇలా బ్యాక్ టు బ్యాక్ సిని మాలు చేసిన ఏచిత్రం కూడామంచి విజయం సాధించలేదు. చేసింది తక్కువ సినిమాలే అయినా ప్రేక్షకులకు బాగా నచ్చేసింది ఈ అమ్మడు.


తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఎస్తేర్ నోరోన్హా మాట్లాడుతూ ..హీరోయిన్ గాఎదగాలంటే చెడ్డ దారిలో వెళ్లి త్వరగా స్టార్ అవ్వొచ్చు.. కానీ అది నాకు ఇష్టం లేదు. మిగతా హీరోయిన్స్ మాదిరిగా నేను కమిట్‌మెంట్స్‌కి ఒప్పుకొని ఉంటే పెద్ద హీరోయిన్ అయ్యే దానిని. షాపింగ్ మాల్స్ ప్రారంభోత్సవానికి కూడా కమిట్మెంట్స్ అడుగుతారు అందుకే నేను వాటికి కూడా దూరంగా ఉంటాను అని ఎస్తేర్ పేర్కొంది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## నేను వేరే పెళ్లి చేసుకోవాలని అనుకున్నా..!

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణూ దేశాయ్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. నటిగా, నిర్మాతగా, దర్శకురాలిగా సత్తా చాటింది. పవన్ కళ్యాణ్ నుండి విడిపోయిన తర్వాత రేణూ తన పిల్లలని చూసుకుంటూ కాలంగ గడుపుతుంది. ఈ మధ్య టైగర్ నాగేశ్వరరావు అనే సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా హిట్ కాకపోవడంతో సైలెంట్ అయింది. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రేణూ దేశాయ్ అప్పుడప్పుడు పలు ఇంట్రెస్టింగ్ విషయాలని షేర్ చేస్తూ వార్తలలో నిలుస్తుంటుంది. పవన్ నుండి విడిపోయాక రేణూ దేశాయ్ మళ్లీ పెళ్లి చేసుకోలేదు. అప్పట్లో తాను ఎవరినో పెళ్లి చేసుకుంటుందని, ఎంగేజ్‌మెంట్ కూడా అయిపోయి ందని వార్తలు వచ్చాయి.తాజాగా తన రిలేషన్ గురించి మాట్లాడుతూ.. అప్పట్లో నేను అరేంజ్డ్ నిశ్చితార్థం చేసుకోవాలి, వేరే రిలేషన్ షిప్‌లోకి వెళ్లాలి అని అనుకున్నాను. అయితే పెళ్లి చేసుకుంటే పిల్లలకి సరైన న్యాయం చేయలేనేమో అని ఆగాను. ఇప్పుడు పిల్లలు ఎదుగుతున్నారు. నేను వేరే జీవితం మొదలు పెడితే వారికి పూర్తి సమయం కేటాయించలేను. అందుకే వేరే రిలేషన్‌లోకి వెళ్లలేదు.ఆధ్యకి 18 పళ్ళు దాటాక తనంతట తాను అన్ని పనులు చేసుకునే స్థాయికి వచ్చాక, తాను బిజీ అయ్యాక పెళ్లి గురించి ఆలోచిస్తానంటూ రేణూ కామెంట్ చేసింది. అంటే భవిష్యత్తులో రేణు దేశాయ్ రెండో పెళ్లి చేసుకొనే అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది. ఇక అకీరా నందన్ వెండితెర ఎంట్రీ గురించి కూడా రేణూ దేశాయ్ మాట్లాడింది.



## లవ్ స్టోరీలో బాలయ్య..!



మనటాలీవుడ్‌లో మాస్ సినిమాలు తీయాలంటే నందమూరి బాలకృష్ణతర్వాతే ఎవరైనా.కేవలం మాస్ సినిమాలు మాత్రమే కాదు, పౌరాణికం, జానపదం వంటి జానర్స్ కి కేర్ ఆఫ్ అడ్రస్ ఆయన. ఫ్యామిలీ స్టోరీస్ ఇప్పట్లో తియ్యడం లేదు కానీ,పాత రోజుల్లో ఫా మిలీ డ్రామాస్‌తో కూడా భారీ బ్లాక్ బస్టర్ హిట్స్ ని కొట్టిన చరిత్ర ఆయనది. అలా అన్ని జానర్స్ లో మెప్పించిన బాలయ్య లవ్ స్టోరీ జానర్ లో మాత్రం ఇప్పటి వరకు నటించలేదు. అదే విధంగా కామెడీ జానర్ లో కూడా ఆయన ఇది వరకు సినిమాలు చేయలేదు. అసలు బాలయ్య తో ఈజానర్స్ లో సినిమాలు తీయా లనే ఆలోచన ఎవరికీ రాదేమో. ఎందుకంటే ఆయనకీ ఉన్న మాస్ ఇమేజ్ అలాం టిది. అయితే బాలయ్య ఎలాంటి జానర్‌లో అయినా అద్భుతంగా నటించగల డు అని అనేక అందర్భాల్లో రుజువు అయ్యింది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215